గర్వించదగ్గ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

- ఎంఈఓ లక్ష్మీనాయక్

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : భారతజాతి యావత్తు గర్వించదగ్గ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేనని ఎంఈఓ లక్ష్మీనాయక్ అన్నారు. బుధవారం ఎన్ ఎస్పీ క్యాంప్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారికత సమాజాభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విష్ణుదాస్యం యతిపతిరావు, ఉపాధ్యాయులు అరుణ, రామకృష్ణారెడ్డి, శివయ్య, హేమావతి, శాంతి, అనిత, మానస, కుమార్, రవికిషోర్, శారద, మౌనిక, దుర్గా, ప్రసాద్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : దేశంలో దళిత వెనుకబడిన మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయిపూలే చేసిన సేవలు మరువలేనివని పలువురు నాయకులు, ఉపాధ్యాయులు అన్నారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలల్లో, లింగగిరి శాంతి విద్యానికేతన్‌లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే విశేష కృషి జరిపారన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇంజమూరి రేవతి, ప్రధానోపాధ్యాయుడు గుండెబోయిన శ్రీనివాస్, డైరెక్టర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు సావిత్రిబాయిపూలే చేసిన కృషి మ రువలేనిదన్నారు. ప్రతి మహిళ ఆమెను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు ఉల్లెందుల మట్టయ్య, బరిగెల విజయ్‌కుమార్, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, సోమయ్య, బి.వెంకటేశ్వర్లు, రాంసైదులు, వెంకటేశ్వర్లు, మదార్ పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌టౌన్ : సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


గరిడేపల్లి : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు


మల్లన్ననగర్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న శ్రీనివాసరావు, పరమేశ్వర్

పాఠశాలలను పరిశీలించిన రాష్ట్రస్థాయి బృందం

హుజూర్‌నగర్‌టౌన్ : పట్టణ శివారులోని ముత్యాలమ్మ వీధి, మల్లన్ననగర్‌లోని పాఠశాలలను అభ్యాసనాభివృద్ధి రాష్ట్రస్థాయి బృందం సభ్యులు సీ.హెచ్ శ్రీనివాసరావు, జి.పరమేశ్వర్ బుధవారం పరిశీలించారు. పాఠశాలలను 3ఆర్ విధానం, పోర్‌ఫోలియో, అసెస్‌మెంట్ విధానాల గురించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీఈ రికార్డులను అప్‌డేట్ చేయించాలని విద్యార్థులందరికి చదవడం, రాయడం, లెక్కలు చేయడం వచ్చేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మీనాయక్, ప్రధానోపాధ్యాయులు రామతారక, వలీ, సీఆర్పీ సైదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేయవద్దు

- నగరపంచాయతీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : రోడ్లపై చెత్తను వేయవద్దని నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని 5,6,7 వార్డుల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొడి, తడి చెత్తలను వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలన్నారు. బహిరంగ మలవిసర్జన చేయరాదని అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నర్సింహ, కౌన్సిలర్లు కంకనాల పుల్లయ్య, జడ శ్రీనివాస్, మీసాల కిరణ్‌కుమార్, సూర్యనారాయణ, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నగరపంచాయతీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

సకాలంలో పింఛన్ ఇవ్వాలని పోస్టాఫీస్ ఎదుట ధర్నా

చింతలపాలెం : ప్రతి నెల పింఛన్ సకాలంలో ఇవ్వాలని మండల పరిధిలోని దొండపాడులోని పోస్టాఫీస్ ఎదుట పింఛన్ బాధితులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పింఛన్ బాధితులు మాట్లాడుతూ నగదును తమకు అందించే క్రమంలో బయోమెట్రిక్ మిషన్లు సహకరించడం లేదని అధికారులు తిప్పించుకుంటున్నారని అన్నారు. పింఛన్ నగదుని నమ్ముకొని బతుకుతున్న తమకు పింఛన్ రాకపోవడంతో ఏమి చేయాలో అర్థంకావడంలేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు స్పందించి పింఛన్‌ను సకాలంలో అందించాలని కోరారు. కార్యక్రమంలో వితంతువులు, వికలాంగులు, వృద్ధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ల బహూకరణ

హుజూర్‌నగర్‌టౌన్ : మండలంలోని కక్కాయలగూడెంలో గల అంగన్‌వాడీ కేంద్రానికి స్థానిక నివాసి అంకతి రవివర్మ రెండు ఫ్యాన్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటర్ల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్లు బుడిగ శ్రీనివాసరావు, ఎస్.కె రఫీ, దొంగరి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు కమలాకర్‌రావు, కలింగారెడ్డి పాల్గొన్నారు.


ఫ్యాన్లు అందజేస్తున్న రవివర్మ

ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టతకు ఈ పాస్

- పౌరసరఫరాల అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్


నేరేడుచర్ల : ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టతకు ప్రభుత్వం ఈ పాస్ విధానాన్ని ప్రవేశపెట్టిందని పౌరసరఫరాల అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ అన్నారు. బుధవారం స్థానిక టౌన్‌హాల్‌లో నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల రేషన్ డీలర్లకు ఈ పాస్ యంత్రాల వాడకం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న విధానం కాదని రేషన్ సరుకులు నల్లబజారుకు తరలకుండా 2006లో వాధ్వా కమిటీ ప్రతిపాదించగా 2007వ సంవత్సరంలో సుప్రీంకోర్టు ఆదేశాను సారం పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సక్రమంగా సరుకులు అందించడానికి పలు రాష్ట్రాలలో కం ప్యూటరీకరణ చేపట్టిందన్నారు. పారదర్శకత కోసం ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటి నుంచి 17 రాష్ట్రాలు ఈ పాస్ విధానం ద్వారా రేషన్ దుకాణాలలో సరుకులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. బినామీ డీలర్ల వ్యవస్థ రూపుమాపడం, ప్రజలకు న్యాయంగా సరుకులు అందించడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ఈ పాస్ యంత్రాల ద్వారా మినీ బ్యాంక్ లావాదేవీలు, విద్యుత్, ఇంటి పన్నువంటి లావాదేవీలను నిర్వహించవచ్చునని అన్నారు. రాష్ట్రంలో ఈ పాస్‌తో 16వేల రేషన్ దుకాణాలు అనుసంధానం అవుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లాపౌరసరఫరాల అధికారి, డి.అనురాధ, డీఎం బి.రాంపతి, నేరేడుచర్ల, పాలకవీడు తహసీల్దార్లు కృష్ణానాయక్, పద్మావతి, జయశ్రీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్

బొత్తలపాలెంలో కాల్వకట్టల కోతతో నీటమునిగిన పంట పొలాలు

- పరిశీలించిన రెవెన్యూ అధికారులు

పాలకవీడు : మండలంలోని బొత్తలపాలెంలో పదో బ్లాక్ ద్వారా ఎన్ఎస్పీ కాల్వలకు జరుగుతున్న సాగర్ నీ టి విడుదల అధికంగా జరగడంతో కాల్వలు కోతకు గురి అయ్యి నీరు సమీప పొలంలోకి ప్రవేశించి గ్రామంలో 20 ఎకరాలకు పైగా నీట మునిగిన సంఘటన బుధవా రం జరిగింది. గ్రామస్తులు, బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. సాగర్ ఆయకట్టుకు జరుగుతున్న రెండో విడుత నీటి విడుదలలో భాగంగా జాన్‌పహాడ్, గుండ్లపహాడ్ రైతుల కోరిక మేరకు చెరువులను నింపుటకు ఎన్ఎస్పీ అధికారులు కాల్వల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. కాల్వలు సక్రమంగా లేకపోవడం పూడిక ఉండడంతో నిర్దేశించిన నీటిని విడుదల చేసినా కాల్వలో ఆ టంకం వల్ల కాల్వకట్టలు బలహీనంగా ఉండడంతో కోత కు గురై సాగర్ నీరు సమీపంలో ఉన్న నాట్లు వేసిన పొ లాలను ముంచెత్తాయన్నారు. సుమారు 30 ఎకరాలకు పైగా నాట్లు మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.


బొత్తలపాలెంలో కోతకు గురైన కాల్వ కట్ట

పరిశీలించిన రెవెన్యూ అధికారులు

గ్రామస్తులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో నీటిని తగ్గించారు. దీంతో రైతులు తాత్కాలికంగా కాల్వ కట్టలకు మట్టిని పోశారు. కోతకు గురైన ప్రాంతాన్ని గిర్దావర్ అప్పారావు, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. నీటమునకతో పొలాల్లో ఇసుకమేట వేసిందని నష్టపరిహారం అందజేయాలని రైతులు అధికారులను కోరారు.

మఠంపల్లి ఎస్ఐ జానయ్యకు సీఐగా పదోన్నతి

మఠంపల్లి : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న జానయ్యకు సీఐగా పదోన్నతి రావడంతో మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కోఆప్షన్ జడ్పీటీసీ గోపు రాజారెడ్డి, మాజీ సర్పంచ్ కొత్తపల్లి కృపానందం, ఆదూరి కిషోర్‌రెడ్డి, గాదె జయభారత్‌రెడ్డి, బుడిగ హుస్సేన్, పొట్ట వెంకన్న, గోపు ఆనంద్‌రెడ్డి, ఆదూరి చిన్నపురెడ్డి, టీఆర్ రాజారెడ్డి, బాల శౌరెడ్డి పాల్గొన్నారు.


ఎస్ఐ జానయ్యను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు


మాట్లాడుతున్న ఎంఈఓ చత్రునాయక్

పాఠశాలల బలోపేతానికి ఎస్ఎంసీల బాధ్యత కీలకం

మఠంపల్లి : పాఠశాలల బలోపేతానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు ఎస్ఎంసీల చైర్మన్లు కీలకమని ఎంఈఓ పానుగోతు చత్రునాయక్ అన్నారు. బుధవారం మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో భౌతిక వనరుల కల్పన, విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెంచుటకు ఎస్ఎంసీలు కీలకపాత్ర పోషించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంకయ్య, బాబు, చంద్రశేఖర్, దామోదర్, పవన్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రాధమ్మ, శారద, ఆర్పీలు సీహెచ్ వెంకటమ్మ, జోసస్, సీఆర్పీలు కమల, నాగమణి పాల్గొన్నారు.

శోభాయాత్రను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : ఈనెల 8న శ్రీవేణుగోపాల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరుగనున్న శోభాయాత్రలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8న శోభాయాత్ర కోసం చేసిన ఏర్పాట్లను వివరించారు. సమావేశంలో నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కుక్కడపు రామ్మోహన్‌రావు, కోటా సూర్యప్రకాశ్‌రావు, అనంతరాములు, కేవీఎన్ మూర్తి, టీవీఎల్, రామారావు, జడ శ్రీను, నర్సింహ, అశోక్, కిరణ్, గిరిబాబు, రాము, శ్రీనివాసాచార్యులు, భాస్కరాచార్యులు, రామకృష్ణాచార్యులు, జగన్నాధచార్యులు, రామలక్ష్మణాచార్యులు పాల్గొన్నారు.

గడ్డిపల్లి ఎస్‌బీఐ మేనేజర్‌గా గీత

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లిలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌గా గీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన మధుకర్‌గుప్తా తన సొంత రాష్ట్రమైన బీహార్‌కు బదిలీపై వెళ్లగా మహబూబాబాద్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహించిన గీత ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకులోని ఖాతాదారులకు ఉత్తమమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. కాగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గీతకు బ్యాంకు సిబ్బంది, పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న గీత

నమస్తే తెలంగాణ
సూర్యాపేట

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 15°

గురువారం 4, జనవరి 2018 | ntnews.com | ntsuryapet.com | పేజీలు 16



ఉత్తమ్.. ఉత్తర ప్రగల్భాలు మానుకో

- ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌కు స్థానం లేదు
- నల్లగొండలో మీటింగ్ పెట్టలేని ఉత్తమ్ అధికారంలోకి రావడం కల్ల..
- 12 అసెంబ్లీ, 2 పార్లమెంట్ సీట్లు టీఆర్ఎస్‌కే..
- పగటి కలలు కనే వారిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు
- ప్రజలకు మేలు జరిగితే అభినందించడం నేర్చుకోండి
- విలేకరుల సమావేశంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

16 లో..

స్వచ్ఛ పట్టణాలు

- నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరికి ఓడీఎఫ్ గుర్తింపు
- స్వచ్ఛ భారత్ మిషన్‌లో నూరు శాతం మరుగుదొడ్లు పూర్తి
- ప్రతి పట్టణంలో అవసరాల తగ్గట్టు పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం
- గతంలోనే సూర్యాపేట, హుజూర్‌నగర్‌కు ఓడీఎఫ్ హోదా
- దేవరకొండలోనూ ఇప్పటికే 100శాతం పూర్తయిన నిర్మాణం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పురపాలికల్లో స్వచ్ఛత

వివరాలు 14లో...

ఉమ్మడి జిల్లాలోని పట్టణాలన్నీ బహిరంగ మల విసర్జన రహిత గుర్తింపు సాధించాయి. గతంలోనే సూర్యాపేట, హుజూర్‌నగర్ ఓడీఎఫ్‌గా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. తాజాగా ఇటీవల కోదాడ, భువనగిరి, మిర్యాలగూడ, నల్లగొండను సైతం పరిగణించింది. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా అర్హులంతా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయడంతోపాటు అవసరమైన మేరకు పబ్లిక్ టాయిలెట్లను నిర్మించడం, వాటిని స్వచ్ఛందంగా పర్యవేక్షిస్తున్న ఫలితంగా ఈ గౌరవం దక్కింది. దేవరకొండలోనూ ఇప్పటికే అర్హులందరికీ మరుగుదొడ్లు నిర్మించగా.. కేంద్ర ప్రభుత్వ పరిశీలన పూర్తి కావాల్సి ఉంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) ప్రకటించిన ఓడీఎఫ్ హోదాతో.. పురపాలికలన్నీ ఇప్పుడు స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మెరుగైన స్థానం సంపాదించడం పైనే దృష్టి కేంద్రీకరించాయి.

– నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ



సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్మించిన మల, మూత్ర విసర్జిత టాయిలెట్లు

ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం



కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

- మూడున్నరేళ్లలో హామీలన్నీ నెరవేర్చాం.. ఇవ్వనివీ అమలు చేస్తున్నాం..
- అందుకే టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు గర్వంగా తిరుగుతున్నారు..
- కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో మంత్రి జగదీష్‌రెడ్డి

ఆడబిడ్డల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని, పుట్టిన నాటి నుంచి పెళ్లి చేసే వరకు చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోందని విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో 196 మందికి రూ.1.35 కోట్ల కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి అందజేసి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చినవే కాకుండా ఇవ్వని హామీలూ మూడున్నరేళ్లలో అమలు చేసిన ఘనత టీఆర్ఎస్‌దేనని, అందుకే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో గర్వంగా తిరుగుతున్నారని అన్నారు.

– సూర్యాపేట, నమస్తే తెలంగాణ

16 లో..

నిధుల వరద

- గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.14 కోట్లు విడుదల
- ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నుంచి మంజూరు
- ఇప్పటికే మూడున్నరేళ్లలో జిల్లాలో రూ.180 కోట్లు రాక
- హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న గ్రామీణ ప్రజలు



ఆత్మకూర్.ఎస్ మండలం ముక్కుడుదేవులపల్లిలో నూతనంగా వేసిన సీసీ రోడ్డు

14 లో..

గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టింది. అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి నిధుల విడుదల కొనసాగుతోంది. తాజాగా రూ.14 కోట్లు మంజూరయ్యాయి. వీటిలో ఉపాధిహామీ మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.12.09 కోట్లు రాగా.. స్థానిక సంస్థల నుంచి తమ వాటాగా రూ.1.80కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన మూడున్నరేళ్లలో మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేల నిధులతోపాటు ఉపాధిహామీ నిధులు, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన వాటితో కలిపి జిల్లాకు దాదాపు రూ.180 కోట్లు విడుదలయ్యాయి. గ్రామాల్లో అంతర్గత రోడ్ల పనులకు ఏడాదంతా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కొనసాగుతూనే ఉన్నాయి.

– సూర్యాపేట, నమస్తే తెలంగాణ ప్రతినిధి

క్రైం ఖబర్

పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు

ఎస్పీ	ప్రకాష్‌జాదవ్	8332901100
ఎస్పీ	కంట్రోల్ రూం నెంబర్	918684224100
ఏఎస్పీ	షేక్ ఇస్మాయిల్	9440795601
నాగేశ్వర్‌రావు	సూర్యాపేట డీఎస్పీ	9440795624
రమణారెడ్డి	డీఎస్పీ కోదాడ	8332902421
డి.శ్రీనివాస్ (సూర్యాపేట)	ఎక్సైజ్ సూపరింటెండెంట్	9440902638
శివశంకర్	సీఐ సూర్యాపేట టౌన్	9440795627
ప్రవీణ్‌రెడ్డి	సీఐ సూర్యాపేటరూరల్	9440795625
శీనయ్య	సీఐ తుంగతుర్తి	9440795696
రజితారెడ్డి	సీఐ కోదాడ	9440795653
జి.రవి	సీఐ కోదాడరూరల్	9440635632
నర్సింహారెడ్డి	సీఐ హుజూర్‌నగర్	9440795697

తక్షణ పోలీస్ సాయానికి 100కు డయల్ చేయండి

రైలు కిందపడి యువకుడి బలవన్మరణం

- వెలుగు చూసిన సూసైడ్ నోట్
- ఆశించిన ఉద్యోగం సాధించలేకపోయాననే బాధతో ఆత్మహత్య చేసుకున్నాడంటున్న కుటుంబ సభ్యులు


రోదిస్తున్న మృతుడి తల్లి, (ఇన్‌సెట్‌లో మృతుడు సురేష్ ఫైల్ ఫొటో)

మిర్యాలగూడ రూరల్ : హమాలీ పనిచేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తూ పెద్ద కొడుకును బీటెక్ వరకు చదివించి ఆశలన్నీ అతనిపైనే పెట్టుకున్న నిరుపేద తల్లి తండ్రులకు పుత్రశోకమే మిగిలింది. చేతికి అంది వచ్చిన కొడుకు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవడంతో తల్లితండ్రులు తల్లడిల్లిన హృదయ విదారక ఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక గణేష్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఎలిజర్ల యాదయ్య, యాదమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. అందులో మొదటి వాడు సురేష్(24) బీటెక్ పూర్తి చేశాడు. హైదరాబాద్‌లో గత కొంతకాలంగా ప్రైవేట్ ఉద్యోగం చేసిన సురేష్ పది రోజుల క్రితం మిర్యాలగూడకు వచ్చాడు. ఏం జరిగిందో తెలియదు కాని ఈ నెల 2 మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండా వద్ద 112 కిలోమీటర్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గుర్తిం చి రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలో ఏరియా దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ అచ్యుతం తెలిపారు.

తమ్ముడ్ని.. చెల్లిని బాగా చూసుకో నాన్న..


రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన సురేష్ బ్యాగులో సుసైడ్ నోట్ లభ్యమైంది. అమ్మా నీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేను...మళ్లీ నీ కడుపున పుట్టి మంచిగా చూసుకుంటా ..నాన్న తమ్ముడి, చెల్లిని బాగా చూసుకో అంటూ రాసి ఉంది. ఆశించినస్థాయి ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురై సురేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. చెప్పకుండా మనసులో ఇంత బాధపెట్టుకున్నావా.. అంటూ కుటుంబ సభ్యులు రోదించిన తీరు పలువురిని కంట తడిపెట్టించింది.

మహిళ గొంతు కోసి రూ.5వేలు అపహరణ


దుండగుల దాడిలో గాయపడ్డ మహిళ

సూర్యాపేటటౌన్ : గుర్తు తెలియని వ్యక్తులు మహిళపై కత్తితో దాడి చేసి గొంతుకోసి రూ. 5వేలు నగదును అపహరించుకుపోయిన ఘటన పట్టణ పోలీస్‌స్టేసన్ పరిధిలోని చంద్రన్నకుంటలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రన్నకుంటలో నివాసం ఉంటుకున్న సంకురుశెట్టి సౌజన్య తన ఇంటి వద్దనే చిన్న కిరాణ షాపు పెట్టుకొని వ్యాపారం చేసుకుంటుంది. కాగా మంగళవారం రాత్రి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి సౌజన్యపై దాడి చేసి గొంతుకోసి కొట్టులో ఉన్న రూ.5వేల నగదును అపహరించుకుపోయారు. బాధితురాలిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. పట్టణ సీఐ శివశంకర్ బాధితురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య


నాగరాజు మృతదేహం

చిలుకూరు : పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని దుదియతండాలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బాణోతు నాగరాజు(23) మద్యానికి బానిసై కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయాడు. బుధవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు 108లో బాధితుడి తరలించే క్రమంలో మార్గమద్యంలోనే మృతి చెందాడు. మృతుడి తల్లి విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నర్సయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం కోదాడ దవాఖానాకు తరలించారు.

విద్యుదాఘాతంతో టిప్పర్ డ్రైవర్ మృతి

మఠంపల్లి : విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని నాగార్జున సిమెంట్స్ కర్మాగారం సమీపంలో చోటు చేసుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం .. మట్టపల్లి గ్రామానికి చెందిన మురుగుపుడి సాగర్ (28) టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఎన్‌సీఎల్ కర్మాగారం సమీపంలో టిప్పర్ హైడ్రాలిక్ మరమ్మతులకు గురికావడంతో పైకి లేపి రిపేర్ చేస్తుండగా విద్యుత్ హైటెన్షన్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్ఐ జానయ్య తెలిపారు.

బ్యాంకును మోసగించిన సిబ్బంది అరెస్టు

- రూ.20లక్షల విలువైన ఇంటి స్థలాల దస్తావేజులు, రూ. 5లక్షల నగదు స్వాధీనం
- కేసు వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీనివాస్


విలేకరులకు కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ : పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో గతేడాది రూ. 2.86 కోట్లు కాజేసిన కేసులో ప్రధాన నిందితుడు బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్‌కుమార్ తోపాటు మరో ముగ్గురు మహిళలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం టూటౌన్ పోలీసుస్టేషన్లో విలేకరులకు ఆయన వివరాలు వెల్లడించారు. పట్టణంలోని సీతారాంపురం కాలనీలో గల ఏపీజీవీబీలో ఫీల్డ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న తాళ్ల సంతోష్‌కుమార్ పట్టణ సమాఖ్య లీడర్ బత్తిని సోమీదేవి, మెప్మాలో పని చేస్తున్న ఆకారపు జానకి, కందిబండ రేవతి సహకారంతో బ్యాంకులో 60సంఘాల పేరులో మోసపూరిత ఖాతాలు తెరిచి ఘరానా మోసానికి పాల్పడి రూ. 2 కోట్ల 86 లక్షల 85 వేల 661 కాజేశాడు. కాగా బ్యాంకు తనిఖీల్లో ఘరానా మోసాన్ని గుర్తించిన బ్యాంకు మేనేజరు లావూడి నరసింహ టూటౌన్ పోలీస్‌స్టేషన్లో 2016 నవంబరు లో ఫిర్యాదు చేశారు. 2016 అక్టోబరు నుంచి 2017 అక్టోబరు మధ్య మోసానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఎస్పీ శ్రీనివాసరావు కేసును విచారించేందుకు మిర్యాలగూడ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించారు. విచారణలో లభించిన ఆధారాల ప్రకారం బుధవారం పట్టణంలోని రేవతి నివాసంలో సంతోష్‌కుమార్‌తోపాటు ముగ్గురు మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. ఫీల్డ్ ఆఫీసర్‌ను విచారించగా కాజేసిన డబ్బుల్లో తనకు సహకరించిన రేవతికి రూ.40 లక్షలు, జానకికి రూ.28 లక్షలు, సోమిదేవికి రూ.3లక్షల30 వేలు ఇచ్చినట్లు తెలిపాడు. సంతోష్‌కుమార్ బ్యాంకు అకౌంటులోని రూ.5లక్షలు, రేవతి, జానకిలకు చెందిన రూ.20 లక్షల విలువైన ఇంటి స్థలాలను దస్తావేజులను జప్తు చేసినట్లు తెలిపారు. కాగా విషయం మీడియాలో రాకుండా చూస్తానని ఓ మధ్యవర్తి చెప్పడంతో రూ.2 లక్షలు ముట్ట చెప్పినట్లు సంతోష్ విచారణలో పేర్కొన్నాడని, ఈ వ్యవహారంపైనా విచారణ చేపడతామని డీఎస్పీ తెలిపారు.

డబ్బులు సంపాదించాలనే తపనతో అడ్డదారి..

తక్కువ కాలంలో భారీగా డబ్బులు సంపాదించాలనే సంతోష్‌కుమార్ ఈ ఘరానా మోసానికి పాల్పడ్డాడు. సంతోష్ ఖమ్మంలోని అతడి బావ వరప్రసాద్ ఇంటికి వెళ్లిగా అనంతరాములు పరిచయమయ్యాడు. ఈ క్రమంలో మరికొంతమంది ఖాజామొయినుద్దీన్, గోపీకృష్ణ, విజయవాడకు చెందిన దుర్గతో పరిచయం పెట్టుకున్నాడు. వారు అద్భుతమైన రైస్ పుల్లింగ్ కాయిన్ ఇస్తామని దానికి రూ.2కోట్లు ఇవ్వాలని సంతోష్‌కు చెప్పారు. ఈ కాయిన్ విదేశాల్లో అమ్మితే కోట్ల రూపాయలు వస్తాయని చెప్పడంతో డబ్బుపై ఆశతో సంతోష్ ఈ నేరానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. రైస్ పుల్లింగ్ కాయిన్ ఇస్తామని చెప్పిన వారికి రూ. కోటి పైగా డబ్బు ముట్టజెప్పినట్లు డీఎస్పీ తెలిపారు. పూర్తిస్థాయిలో విచారించి నేరంతో సంబంధమున్న వారిని అరెస్టు చేస్తామని తెలిపారు. సమావేశంలో సీఐలు సాయీశ్వర్‌గౌడ్, ధనుంజయ్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్ఐలు శేఖర్, వెంకట్‌రెడ్డి, సిబ్బంది మట్టయ్య, నాగరాజు ఉన్నారు.

బాలికపై లైంగిక దాడికి యత్నం

పెన్‌పహాడ్ : బాలికపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిపై పెన్‌పహాడ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ కేటీ మల్లేష్ తెలిపిన ప్రకారం..గామానికి చెందిన ఓ బాలిక పత్తి కూలి నిమిత్తం గ్రామ శివారులోని వ్యవసాయ భూమికి వెళ్లింది. గమనించిన అదే గ్రామానికి చెందిన లక్కపాక నరేందర్ కాపు గాసి పత్తి చేలో బాలికపై లైంగిక దాడికి యత్నించాడు. ఎలాగోఅలా అతడి బారి నుంచి తప్పించుకున్న బాలిక ఇంటికి చేరుకొని తల్లిదండ్రులకు విషయాన్ని చెప్పడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలు ఫిర్యాదు నిందితుడు నరేందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్సపొందుతూ గీత కార్మికుడు మృతి


చండూరు : తాడిచెట్టుపై నుంచి కిందపడి తీవ్రగాయాలపాలై చికిత్సపొందుతూ గీతకార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని తాస్కానిగూడెంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొంపల్లి అంజయ్య (48) వృత్తిరీత్యా గీత కార్మికుడు. ఈనెల 1న అంజయ్య తాడిచెట్టు ఎక్కిగా ప్రమాదవశాత్తు జారి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్సనిమిత్తం హైదరాబాద్ తరలించి ఓ ప్రైవేటు దవాఖానలో చేర్చారు. పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు కుమారులతోపాటు కుమార్తె ఉన్నారు.

సాగర్ కాల్వలో గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

వేములపల్లి : సాగర్ ఎడమ కాల్వలో గల్లంతైన మిర్యాలగూడలోని ఇస్లాంపురం ప్రాంతానికి చెందిన విద్యార్థి అనాస్ (18)మృతదేహం లభించినట్లు ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపారు. ఈనెల 1న అనాస్ తన స్నేహితులతో కలసి వేములపల్లి వద్ద గల సాగర్ కల్వకు వెళ్లారు. ప్రమాదవశాత్తు కాల్వలో పడి గల్లంతయ్యాడు. తండ్రి అన్వర్‌పాష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు గాలించగా పెన్‌పహాడ్ మండలం అన్నారం సమీపంలో బుధవారం అనాస్ మృతదేహం లభ్యమైందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం ఏరియా దవాఖానకు తరలించారు.

సాగర్ ఎడమ కాల్వలో వ్యక్తి గల్లంతు

గరిడేపల్లి : సాగర్ఎడమ కాల్వలో ఈదుతూ ఇవతలి ఒడ్డు నుంచి అవతలి ఒడ్డుకు వెళ్తున్న క్రమంలో వ్యక్తి గల్లంతైన ఘటన మండలంలోని పొనుగోడు గ్రామంలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గరిడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన యల్లావుల రామలింగయ్య(45) అనే వ్యక్తి మంగళవారం గ్రామానికి చెందిన మరో ఇద్దరితో కలిసి గ్రామానికి దగ్గరల్లోని రిజర్వాయర్ సమీపంలో కాల్వకు అవతలి వైపున ఉన్న పొలంలో పనులు చేసేందుకు కాల్వలో ఈదుతూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు గల్లంతైనట్లు తెలిపారు. రామలింగయ్య కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.


రామలింగయ్య (ఫైల్ ఫొటో)

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం :ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబస భ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కార ణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకా యిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజ యం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభ వార్త వింటారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.

మిథునం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అను కోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తా త్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవు తుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యా నికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకో వటం మంచిది. వ్యాపార లావాదేవీలకు అను కూలం కాదు.

కర్కాటకం : దూరప్రదేశంనుంచిఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణంచేసే అవకాశ ముం టుంది. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలో చించి తీసుకోవడం మంచిది.

సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబం ధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముం టుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కన్య : ఈరోజుమీకుఆనందంగా, లాభదాయకంగాఉం టుంది. అను కోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీకుటుంబసభ్యుల నుకలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల నుంచిఅనుకోనిలాభంవస్తుంది.

తుల: ఈరోజు వృత్తిపరంగా అనుకూలంగాఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయి దా పడుతున్నపనులుపూర్తవుతాయి. ఉద్యోగ విష యంలో విదే శీ యానానికి సంబంధించిశుభవార్తవింటారు. మీప్రతిభకు గు ర్తింపు లభిస్తుంది. మానసికంగా ఉత్సా హంగా ఉంటారు.

వృశ్చికం: ప్రయాణంచేసేఅవకాశంఅధికంగాఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ అనారోగ్యా ల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్ర లేమి కార ణం గా రోజంతాఏదో తెలియని అసౌకర్యంగా ఉంటుంది. మి త్రులతో కలిసి ఆధ్యాత్మికక్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.

ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్య పూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవస రమైన చిక్కుల్లోఇరుక్కునే అవకా శముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది.

మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసు కుంటాయి. మీ జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగి పో తాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలి తాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యాపారం ప్రారంభిస్తారు. ఆర్థికస్థితి మెరుగవుతుంది. చర్చలకు, కమ్యు నికేషన్‌కు అనుకూల దినం.

కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసు కుంటాయి. పదోన్నతి కొరకు లేదా నూతన ఉద్యోగం కొ రకు ప్ర యత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలు ఉంటా యి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.

మీనం: ఆర్థికంగాకొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మతకతకు గుర్తిపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగ స్వామి కి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుం టుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ఈ-పాస్‌తో రేషన్ అక్రమాలకు అడ్డుకట్ట

- డీఎస్ఓ అనురాధ
- వివిధ మండలాల డీలర్లకు ఈ-పాస్‌తో యంత్రాలు అందజేత



ఈ-పాస్ మిషన్లను అందజేస్తున్న డీఎస్ఓ అనురాధ, రాంపతినాయక్, భిక్షానాయక్

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : ఈ-పాస్‌తో రేషన్ అక్రమాలకు అడ్డుకట్ట వేసే అవకాశం ఉందని డీఎస్ఓ అనురాధ అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం హుజూర్‌నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, మఠంపల్లి, చింతలపాలెం, మేళ్లచెర్వు మండలాల రేషన్ డీలర్లకు ఈ-పాస్ మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 609 రేషన్ దుకాణాలున్నాయని వాటిలో 3,04,750 కార్డులుండగా 10 లక్షలకు పైనే లబ్ధిదారులున్నారని తెలిపారు. ఈ-పాస్ మిషన్లపై వేలిముద్రలు వేస్తేనే రేషన్ సరుకులు ఇస్తారన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఈ-పాస్ యంత్రాల ద్వారానే రేషన్ సరుకులు అందజేయనున్నామని తెలిపారు. గోడౌన్‌లలో బియ్యం సరఫరా చేయడంలో హెచ్చుతగ్గులు వస్తున్నాయని డీలర్లు చెపుతున్నారని దీనికి వేయింగ్ మిషన్ల ద్వారా తూకం వేసి సరఫరా చేయడానికి ప్రయత్నాలను చేస్తున్నామన్నారు. ఇప్పటికే సూర్యాపేట, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో డీలర్లకు ఈ-పాస్ మిషన్లపై అవగాహన సమావేశాలను పెట్టామని, ఇంకా సందేహాలుంటే రేషన్ దుకాణాలకు నిపుణులు వచ్చి వివరిస్తారన్నారు. సరకులు తీసుకున్నా, డీలర్ల వద్దకు సరుకులు రాగానే మొబైల్‌కు మే సే జ్ వచ్చేలా ఏర్పాటు చేస్తున్నామని మొ బైల్ నెంబర్ల సేకరణలో జిల్లాలో హుజూర్‌నగర్ వెనుకబడి ఉందన్నారు. కార్యక్రమం లో సివిల్ సప్లయ్ డీఎం రాంపతినాయ క్, ఆర్డీఓ భిక్షానాయక్, ట్రైనర్ కాశీ విశ్వనాథ్, తహసీల్దార్లు, చంద్రశేఖర్, దేవకర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం

పెన్‌పహాడ్ : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె పూర్తిగా దగ్ధం అయిన సంఘటన మండల పరిధిలోని దూపాడ్ గ్రామంలో బుధవారం జరిగింది. వివరాలోకి వెళ్తే.. మద్దెల సైదులుకు చెందిన గుడిసెకు ప్రమాదశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరిగి ఒక్క సారిగా మంటలు ఎగిసి పడ్డాయి. అప్పటికే సైదులు కుటుంబ సభ్యులు కూలీ పనులకు వెళ్లారు. గ్రామస్తులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పో యింది. కౌలుకు తీసుకొని పండించిన 155 బస్తాల ధాన్యం అమ్మగా వచ్చిన రూ.లక్ష , కట్టుబట్టలు, టీవీ, తిండి గింజలు సైతం కాలి బూడిదయినట్లు బాధితుడు తెలిపారు. గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ శ్యాంసన్, అరవిందు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేపట్టగా ఇరువురికి షాక్‌కు గురైయ్యారు. శ్యాంసన్ పరిస్థితి విషమించడంతో సూర్యాపేటకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ సభ్యుడు పిన్నేని కోటేశ్వర్‌రావు, సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య సంఘటనా స్థలానికి చేరుకొని కట్టుబట్టలతో బజారున పడ్డ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈమేరకు జడ్పీటీసీ కోటేశ్వర్‌రావు రూ.5వేలు, సర్పంచ్ సోమయ్య రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

గుంటకండ్ల సావిత్రమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తాం

- మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత

హాలియా, నమస్తే తెలంగాణ : దివంగత గుంటకండ్ల సావిత్రమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తామని, ఆమె పేరిట నెలకొల్పిన ట్రస్ట్ ద్వారా నిరుపేద విద్యార్థులను ఆదుకుంటామని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి, ఎస్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుంటకండ్ల సునీత అన్నారు. బుధవారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం జరిగి సమావేశంలో ఆమె మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ అస్మాతయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య ఎంసీ. కోటిరెడ్డి, హన్మంత్‌రావు, ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా వెంకట్‌రామ్‌రెడ్డి

నీలగిరి: తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం నల్లగొండజిల్లా అధ్యక్షుడిగా ఏడుదొడ్ల వెంకట్‌రామ్‌రెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం టీఎన్జీవోస్ భవన్‌లో సంఘం జిల్లా కమిటీ ఎన్నికలను ఎన్నికల అధికారి మామిడాల రమేష్ నిర్వహించారు. సహాయ అధ్యక్షుడిగా అయిటిపాముల విశ్వేశ్వర్‌రావు, కార్యదర్శిగా ఎం. శ్రావణ్‌కుమార్, కోశాధికారిగా మోర కమలాద్రి, ఉపాధ్యక్షుడిగా చేపూరి నర్సింహ్మాచారి, వి.లక్ష్మణమూర్తి, వి.మాధవి, దయాకర్‌రెడ్డి, దుర్గా మల్లేశ్వరి, కిరణ్ కుమార్, దయాకర్‌రావు, శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులుగా పాండునాయక్, ఎండి జాఫర్, టి.రమాదేవి, విజయ్‌కృష్ణ, మోహనస్వామి, శ్రావణ్‌కుమార్, అబ్దుల్ కలీల్, సునిత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీనివాస్, ప్రచారకార్యదర్శిగా లింగస్వామి, కార్యాలయకార్యదర్శిగా భాస్కర్,స్పోర్ట్స్‌కార్యదర్శిగా జావేద్, ఉమెన్స్ సెక్రటరీగా రమాదేవి, సాంస్కృతిక కార్యదర్శిగా పి.శ్రీనివాస్, సభ్యులుగా అబీబ్, గోవర్ధన్‌రెడ్డి, ఎస్.రమ్యసుధ, డి. లక్ష్మమ్మ, ఎ.రామక్రిష్ణారెడ్డి, లక్ష్మణ్, రమేష్, రవికిరణ్, బి. సత్తయ్య, జి.కరుణశ్రీ ఎన్నికయ్యారు.

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై టీఆర్‌ఎస్‌లో చేరిక

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్
- తుంగతుర్తి, నాగారం మండలాల్లో వివిధ పార్టీల నుంచి టీఆర్‌ఎస్‌లో చేరిక




తుంగతుర్తి : గానుగుబండ, కర్విరాలలో టీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే గాదరికిశోర్, తదితరులు

తుంగతుర్తి :ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు రాజీనామాలు చేసి టీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కర్విరాల, గానుగుబండ గ్రామానికి చెందిన వారు సు మారు 200ల మందికి పైగా మండల కేం ద్రంలో ఎమ్మెల్యే కిశోర్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని నియోజకవర్గానికి తేనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 69, 70, 71 డీబీఎంల మరమ్మతుల కోసం సు మారు రూ. 202 కోట్ల ప్రతిపాదనలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కర్విరాల గ్రామ అభివృద్ధి సుమారు రూ.10లక్షల నిధులను కే టాయించి ఈ నెల చివరి నాటికి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం గానుగుబండలో ఇటీవల కాంగ్రెస్ దుండగుల దాడిలో గాయపడ్డ గుండగాని శ్రీనివాస్‌గౌడ్, వెంకన్నలను పరామర్శించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ జి ల్లా కో-ఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, మండ లాధ్యక్షుడు గుడిపాటిసైదులు, జి ల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, దాయం విక్రంరెడ్డి, తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్, నల్లు రాంచంద్రారెడ్డి, వెలుగు సైదులు, ఉపసర్పంచ్ కరుణాకర్, బీరపూల నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ రజాక్, టీఆర్‌ఎస్వీ ని యోజకవర్గ అధ్యక్షుడు గునగంటి సం తోష్, రమే ష్, గోపగాని శ్రీనివాస్, వెంకన్న, కుశవలరెడ్డి, దు గ్గయ్య శ్రీనివాస్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం మండలంలో..

నాగారం : మండలంలోని పసునూరు గ్రామ ఆవాసం శాంతినగర్‌లో పసునూరు ఎంపీటీసీ గుగులోతు సుజాత రవీందర్ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలోకాంగ్రెస్ నుంచి టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. పసునూరు ఆవాస గ్రామమైన శాంతినగర్, లక్ష్మాపురం గ్రామాలు త్వరలో నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాట్లు కానున్నట్లు పేర్కొన్నారు. పసునూరు లో సీసీ రోడ్డుకు రూ.5లక్షలు, లక్ష్మాపురంలోరూ. 5 లక్షలు, శాంతినగర్‌కు రూ.5లక్షలు కేటాయించినట్లు తెలిపారు. మెగ్యా, హేమ్లాతండాలకు రూ. 20 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు గ్రామంలో టీఆర్‌ఎస్ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పార్టీలో చేరిన వారిలో ఎంపీటీసీ గుగులోతు సుజాత రవీందర్, చిప్పలపల్లి శేఖర్, మల్లెపాక సోమయ్య, రామనర్సింహరెడ్డి, జాటోతు సోమన్న, వెంకన్న, ముత్తయ్యలతో పాటు దాదాపు 150మంది టీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పేరాల పూలమ్మ, మ ండలాధ్యక్షుడు గుండగాని అంబయ్య, రైతు స మన్వయ సమితి మండల కో-ఆర్డినేటర్ పానుగంటి నర్సింహారెడ్డి, పొదిల రమేష్, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, శోభన్ బాబు, కంచర్ల విజయ్, పొదిల ఉమేష్, మామిడి సతీష్, హుస్సేన్, బాడేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల సీఐగా శివశంకర్‌గౌడ్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న శివశంకర్ గౌడ్

మునగాల : మునగాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శివశంకర్‌గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కాపాడేందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తాను సిద్దిపేట ట్రాఫిక్ సీఐ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. తనకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని గరిడేపల్లి, గుర్రంపోడు, త్రిపురవరం, కోదాడ, నకిరేకల్‌లలో ఎస్ఐగా, హాలియా సీఐగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు టీఆర్‌ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ స్టాలిన్‌రెడ్డి, బుర్రి శ్రీరాములు తదితరులు పుష్పగుచ్ఛాలందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు నగేష్, నారాయణరెడ్డి, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆమోస్ జాని, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్
- ఘనంగా జయంతి వేడుకలు



కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న స్వేరోస్ సభ్యులు

సూర్యాపేటటౌన్ : సావిత్రిబాయిపూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృ షి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొని ముందుగా ఆమె చి త్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు జానకి, రాష్ట్ర కమిటీ సభ్యులు శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి, సభ్యులు ఉమ, సరిత, ఉపేంద్ర, మధు కర్, దుర్గ, సౌజన్యం, రాజేశ్వరి, టీఆర్‌ఎస్ నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, పూర్ణ శశికాంత్, బీరవోలు శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఎస్.కె. తాహేర్‌పా ష, గండూరి ర మేష్, దండు మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే జీవితం అందరికీ ఆదర్శనీయం : డీఈఓ

చివ్వెంల : భారత మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని డీఈఓ బి. వెంకటనర్సమ్మ అన్నారు. స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో స్వేరోస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే జయంతి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పా ల్గొన్నారు. పూలె చిత్రపటానికి పూల మాలలతో నివాళులర్పించి మా ట్లాడారు. కా ర్యక్రమంలో ఎంఈఓ కట్టా ఎల్లారెడ్డి, స్వేరోస్ సెంట్రల్ కమిటీ సభ్యులు దుర్గయ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు శో భ, గౌరవాధ్యక్షుడు గద్దల సురేష్, పూలమ్మ, జానకి, సైదులు, వేణు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ వెంకటనర్సమ్మ

దాతల సహకారం అభినందనీయం

- ఇంటర్ విద్యాధికారి రుద్రంగి రవి



మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్న రుద్రంగి రవి

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ :ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల ఆకలి తీర్చేందుకు దాతల చేయూత నివ్వడం అభినందనీయమని జిల్లా ఇంటర్ విద్యాధికారి రుద్రంగి రవి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఉచి త బస్‌పాస్, పరీక్షా రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, పూరె వెంకయ్య, మేరి, శ్రీను, శ్రీనివాస్, సైదులు, శ్రీనివాసరెడ్డి, నరసింహారావు, హేమచందర్, మహేష్, రమేష్, రాంమూర్తి, అంజయ్య, రమణారెడ్డి, గోపిక, సునీత, ఉపేంద్ర పాల్గొన్నారు.

నిధుల వరద

- గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.14కోట్లు విడుదల
- ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నుంచి మంజూరు
- ఇప్పటికే మూడున్నరేళ్లలో జిల్లాలో రూ.180 కోట్లు రాక
- హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న గ్రామీణ ప్రజలు

సూర్యాపేట, నమస్తేతెలంగాణ ప్రతినిధి : టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన మూడున్నరేళ్లలో గ్రామాలకు మహర్దశ పట్టుకుంది. గత ఉమ్మడి రాష్ట్రంలో 60ఏళ్లలో జరుగని అభివృద్ధి నేడు జరుగుతున్నది. ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలన్నా రోడ్డు సౌకర్యం ఉండాల్సి ఉండగా ఈ మేరకు ప్రభుత్వం తన ప్రాధాన్యతలో పెట్టుకుంది. ప్రతి గ్రామం నుంచి మండలానికి, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రోడ్ల నిర్మాణాలు ఇప్పటికే పూర్తి కావస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారుల నుంచి మొదలు కుంటే గ్రామాల్లో గల్లీగల్లీకి సీసీ రోడ్లు వేస్తుండడం కనిపిస్తుంది. గత మూడున్నరేళ్లల్లో గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల కోసం దాదాపు రూ.180 కోట్లతో నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. మూడున్నరేళ్లుగా ప్రతి నియోజకవర్గానికి రూ.3కోట్ల చొప్పున రూ.36 కోట్లు విడుదల కాగా ఉపాధి హామీ పథకం ద్వారా మెటీరియల్ కాంపోనెంట్ నిధులు గతేడాది రూ.42 కోట్లు, తాజాగా నేడు రూ.14 కోట్లు మంజూరయ్యాయి. ఇవి కాక గతేడాది అక్టోబర్‌లో సూర్యాపేట పర్యటనకు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ పంచాయతీలకు రూ.15 లక్షలు, తండాలకు రూ.10 లక్షల చొప్పున సీసీ రోడ్ల నిర్మాణాల కోసం రూ.85 కోట్లు మంజూరు చేసి జీఓ కూడా విడుదల చేసిన విషయం విదితమే. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి గల్లీకి రోడ్డు నిర్మాణం జరుగుతుంది.

సూర్యాపేటలో ఎవరూ ఊహించని రీతిన

ప్రధానంగా మంత్రి సొంత నియోజకవర్గమైన సూర్యాపేటలో ఎవరూ ఊహించని రీతిలో ప్రతి గ్రామంలోని రోడ్లు సీసీలుగా మారుతున్నాయి. ఇప్పటి వరకు దాదాపు రూ.65కోట్లకు పైనే కేవలం గ్రామాల్లోని అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఎంతో చారిత్రాత్మకమైన సూర్యాపేట నియోజకవర్గం అభివృద్ధిలో మాత్రం అట్టడుగు స్థానంలో ఉండగా మంత్రిగా వచ్చిన గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నియోజకవర్గాన్ని అద్దంలా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే వేసిన రోడ్లు, కొనసాగుతున్న పనులతో ఈ ఏడాది పూర్తయ్యే నాటికి దాదాపు 99శాతం రోడ్లు సీసీలుగా మారుతాయని అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రతిపాదనలు తయారు చేస్తున్న అధికారులు

ఉపాధిహామీ మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా జిల్లాకు విడుదలైన రూ.14 కోట్లకు సంబంధించి పనులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేసే పనిలో అధికార యంత్రాంగం కసరత్తు మొదలుపెట్టింది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే ఈ పనులకు ఈ శాఖతో పాటు డీఆర్‌డీఏ, డీపీఓ, జిల్లా పరిషత్ తదితర అధికారులతో కమిటీ పనులను గుర్తిస్తుంది. మంత్రి జగదీష్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన సూర్యాపేటకు రూ.5కోట్ల వరకు వెచ్చించి మిగిలిన మూడు నియోజకవర్గాలకు 7 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిసింది. గత ఆర్థిక సంవత్సరంలో కూడా జిల్లాకు రూ.40.82 కోట్లు విడుదల కాగా దాదాపు రోడ్ల నిర్మాణాలు పూర్తికావచ్చాయి. మొత్తం మీద గత మూడున్నరేళ్లలో కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామాల్లోని అంతర్గత రోడ్ల నిర్మాణాలు కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతుండగా ప్రజలు హర్షాతి రేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది గడిచి మంజూరైన రోడ్ల నిర్మాణం పూర్తయితే వచ్చే ఆర్థిక సంవత్సరం కొత్తగా రోడ్లు వేసేందుకు గుంతల రోడ్లు దొరక్కపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రతిపాదనలు తయారు చేస్తాం

జిల్లాలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.12.09కోట్లు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా విడుదల చేస్తూ జీఓ విడుదలైంది. దీనికి సుమారు రూ.2కోట్ల వరకు నిధులను స్థానిక సంస్థలు లేదా శాసనసభ్యుల నిధుల నుంచి సమకూరుతాయి. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో కమిటీగా ఏర్పడి ప్రజాప్రతినిధుల సహకారంతో నూతనంగా నిర్మించాల్సిన రోడ్లను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేస్తాం.

–సంగమేశ్వర్, పంచాయతీరాజ్ ఈఈ



గులాబీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శశిధర్‌రెడ్డి

అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం

- టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి

కోదాడ టౌన్ : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం ఉంటుందని టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక తెలంగాణ భవనలో బుధవారం మునగాల మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన ముస్లిం కుటుంబాలు టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కుల వృత్తి దారులకు, మైనార్టీలకు, బీసీలకు అన్ని కులాల కోసం వివిధ రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరికీ లబ్ధిచేకూరేల చూస్తున్నారన్నారు. నియోజకవర్గంలో టీఆర్ఎస్ బలం పుంజుకుందని సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. మాదారం గ్రామ అధ్యక్షుడు నంద్యాల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగేంద్రబాబు, లింగారెడ్డి, రాయపూడి వెంకటనారాయణ, తుపాకుల భాస్కర్, యలక కవిత, ఫకీర్, సైదులు, నాగల్‌మీర, రఫి, రాజు పాల్గొన్నారు.



కళాకారుడు గుంటి పిచ్చయ్యను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

విశిష్ట సేవలకు పురస్కారాలు

మఠంపల్లి : సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని విశిష్ట సేవలందించిన మండల కేంద్రానికి చెందిన సాంఘీక సంక్షేమ గురుకు ల పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ గుగ్గ విజయకుమారి, కళారంగంలో పలు సేవలందించిన గుంటి పిచ్చయ్యకు బుధవారం వరంగల్ జిల్లా హన్మకొండ అంబేద్కర్ భవన్ ఆడిటోరియంలో సావిత్రీ బాయి ప్రజాసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ చేతుల మీదుగా షీల్డ్, ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాలతో ఘనంగా స న్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసిన సేవలు గు ర్తుంచుకొని రాష్ట్రస్థాయిలో అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉం దని సన్మాన గ్రహీతలు అన్నారు. కార్యక్రమంలో ఎస్‌పీపీఎస్‌ఎస్ జాతీ య అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్లు, పెద్దోజు రవిచంద్ర, తాడూరి శ్రీనివాస్, కవులు, కళాకారులు, పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

7నుంచి యోగా సర్టిఫికెట్ కోర్సుకు శిక్షణ

బొడ్రాయిబజార్ : పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో ఈనెల 7నుంచి 25రోజులు యోగాలో సర్టిఫికెట్ కోర్సుకు పట్టణంలోని చర్చి కంపౌండ్‌లోని పతంజలి యోగా కేంద్రంలో శిక్షణ నిర్వహిస్తున్నట్లు పతంజలి యోగా సేవా సమితి అధ్యక్షుడు తిరునగరు యాదగిరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యోగా సర్టిఫికెట్ ద్వారా నిరుద్యోగులైన యువతీ యువకులు, స్త్రీలు, పురుషులకు స్వయం ఉపాధి లభిస్తుందన్నారు. ఆసక్తి గల వారు సెల్ : 9912789927కు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

8నుంచి ఉమ్మడి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : ఈనెల 8నుంచి ఉమ్మడి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయని విఘ్నేశ్వరయూత్ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 12,116, ద్వితీయ బహుమతి 10,116, తృతీయ బహుమతి 7,116, చతుర్థ బహుమతి 4,116లను ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్ : 7095081481, 8977448829 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఖతర్‌లో గల్ఫ్ టీఆర్ఎస్ విభాగం 5వ వార్షికోత్సవం

అర్వపల్లి : దోహ ఖతర్ పట్టణంలో టీఆర్ఎస్ గల్ఫ్ విభాగం 5వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఆర్ఎస్ గల్ఫ్ విభాగం గౌరవాధ్యక్షుడు శ్రీధర్ అబ్బగాని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇండస్ట్రీయల్ పాలసీని అమలుచేస్తుందని తెలిపారు. దీంతో అనేక ప్రముఖ కంపెనీలు తెలంగాణకు వస్తున్నాయని అన్నారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయుల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ వేడుకల్లో బండారపు శోభన్‌గౌడ్, సుందరగిరి శంకర్, రాజు, మహేందర్, ప్రమోద్, విష్ణు రమేష్, అబ్దుల్లా, ముస్తాక్, వేణుగోపాల్, నర్సయ్య పాల్గొన్నారు.



దోహ ఖతర్‌లో వార్షికోత్సవంలో గల్ఫ్ టీఆర్ఎస్ విభాగం సభ్యులు

స్వచ్ఛ పట్టణాలు...

నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పట్టణాలు ముందున్నాయి. వందకు వంద శాతం బహిరంగ మల విసర్జన రహిత దేశంగా మార్చే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్(ఎస్బీఎమ్)లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేశాయి. ఉమ్మడి జిల్లాలో నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి, మిర్యాలగూడ, కోదాడ మున్సిపాలిటీలతో పాటు హుజూర్‌నగర్, దేవరకొండ నగర పంచాయతీలున్నాయి. ఈ ఏడు పట్టణాల్లోనూ స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా వచ్చిన ప్రతి అర్హుడైన దరఖాస్తుదారుడికీ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావడం విశేషం. ఈ నేపథ్యంలోనే తాజాగా ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరి పట్టణాలకు కేంద్ర ప్రభుత్వం ఓడీఎఫ్ (బహిరంగ మల విసర్జన రహిత ప్రాంతం) హోదా ప్రకటించింది. 2016లోనే సూర్యాపేట మున్సిపాలిటీ, హుజూర్‌నగర్ నగర పంచాయతీలకు ఈ గౌరవం దక్కింది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.12వేలను ప్రభుత్వం ఖర్చు చేయగా.. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉంది. మున్సిపాలిటీలకు సంబంధం లేకుండా ప్రైవేటు సంస్థలకు కాంట్రాక్టు అప్పగించి వీటి నిర్మాణాలు పూర్తి చేశారు. కొన్ని పట్టణాల్లో గతంలోనే నిర్మించిన టాయిలెట్లకు ప్రధాన మురుగునీటి వ్యవస్థలతో సంబంధాలు లేకపోవడంతో వాటి పునరుద్ధరణ కోసం ఒక్కో టాయిలెట్‌కు రూ.7వేలు వెచ్చించారు.

ఏడు పట్టణాల్లో వంద శాతం మరుగుదొడ్లు పూర్తి..

2016 జూన్‌లోనే ఓడీఎఫ్ ప్రకటన పొందిన సూర్యాపేట మున్సిపాలిటీలో 1867మంది అర్హుల్లో అందరికీ అంతకు ముందే మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది. ఇవేకాకుండా పట్టణంలో ప్రస్తుతం 6 పబ్లిక్ టాయిలెట్లు, 7 పీపీటీ మూత్రశాలలు, కొత్త బస్టాండ్ వద్ద మరో షీ టాయిలెట్‌ను పబ్లిక్ కోసం కట్టించారు. 20వార్డులున్న హుజూర్‌నగర్ నగర పంచాయతీని 2016 సెప్టెంబర్ 28న కేంద్ర ప్రభుత్వం ఓడీఎఫ్‌గా ప్రకటించింది. ఇక్కడ 2195 దరఖాస్తులు చేసుకోగా అర్హత సాధించిన 2058టాయిలెట్ల నిర్మాణంతోపాటు రెండు పబ్లిక్ టాయిలెట్లు సైతం పూర్తి చేశారు. భువనగిరి మున్సిపాలిటీలో 957కు 957.. 30 వార్డులున్న కోదాడ మున్సిపాలిటీలో 2248కి 2248 నిర్మాణాలు ఇటీవల పూర్తయ్యాయి. కోదాడలో 5 పబ్లిక్ టాయిలెట్లు సైతం నిర్మించారు. నల్లగొండ పట్టణంలో 6616 మంది దరఖాస్తులు చేసుకోగా.. 4521 అర్హులుగా తేల్చి మంజూరు చేశారు. వాటిని 100 శాతం పూర్తి చేశారు. 9 పబ్లిక్ టాయిలెట్లు నిర్మించారు. మిర్యాలగూడలో 3331 దరఖాస్తులకు 1231 తిరస్కరించి మిగిలిన 2080 నిర్మాణాలతోపాటు ఒక్క షీ టాయిలెట్ ప్రత్యేకంగా ఇటీవల పూర్తి చేశారు.

పట్టణం	దరఖాస్తులు	తిరస్కరణ	మంజూరు	నిర్మాణంపూర్తి
నల్లగొండ	6616	2095	4521	4521
మిర్యాలగూడెం	3331	1231	2080	2080
కోదాడ	2500	252	2248	2248
సూర్యాపేట	2341	474	1867	1867
భువనగిరి	1210	253	957	957
హుజూర్‌నగర్	2195	137	2058	2058
దేవరకొండ	1343	271	1072	1072

స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల పైన మున్సిపాలిటీల ప్రత్యేక దృష్టి..

గతంలోనే సూర్యాపేట, హుజూర్‌నగర్ పట్టణాల్లో తనిఖీలు నిర్వహించిన క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ).. 2016లోనే ఓడీఎఫ్‌గా ప్రకటించింది. తాజాగా నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరికీ ఆ హోదా దక్కింది. 20వార్డులు కలిగిన దేవరకొండ నగర పంచాయతీలోనూ మొత్తం 1343మంది వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం దరఖాస్తులు పెట్టుకోగా 271తిరస్కరించారు. 1072మంజూరు చేసి వాటన్నింటినీ ఇటీవలే పూర్తి చేశారు. ప్రస్తుతం దేవరకొండలో పబ్లిక్ టాయిలెట్లు 4 ఉన్నాయి. క్యూసీఐ బృందం తనిఖీలు కొనసాగుతున్నాయి. త్వరలోనే దేవరకొండకు సైతం ఓడీఎఫ్ ప్రకటన రావడం ఖాయంగా కనిపిస్తోంది. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయడంతోపాటు వాటిని పరిశుభ్రంగా నిర్వహిస్తున్న తీరును సైతం పరిశీలిస్తున్న కేంద్రం ప్రతి ఏటా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులు ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. మొత్తం 4200మార్కులు ఉన్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఓడీఎఫ్ పట్టణాలకు 420మార్కులు కలవనున్నాయి. మిగిలిన పారిశుధ్య అంశాలను సైతం పరిశీలించడంతోపాటు పట్టణవాసుల ఓటింగ్‌తో కలిపి వచ్చిన మార్కుల ఆధారంగా ర్యాంకులు ప్రకటిస్తారు.

ఓడీఎఫ్ ప్రకటనతో పట్టణాభివృద్ధి నిధుల కేటాయింపులోనూ ప్రాధాన్యం దక్కనుంది.

నిబంధనలు ఉల్లంఘిస్తే ఏజెన్సీలు సీజ్ చేస్తాం : ఆర్డీఓ


మాట్లాడుతున్న ఆర్డీఓ భిక్షానాయక్

కోదాడ, నమస్తే తెలంగాణ : నిర్ధేశించిన ధర కంటే గ్యాస్ సిలిండర్‌కు అదనంగా డబ్బులు తీసుకుంటే గ్యాస్ ఏజెన్సీలను సీజ్ చేస్తామని ఆ ర్డీఓ భిక్షానాయక్ హె చ్చరించారు. కోదాడ శ్రీశ్రీ గ్యాస్ ఏజెన్సీని బు ధ వారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీ వారు ₹ 809 తీసుకోవాల్సి ఉండగా ₹ 90 అధికంగా తీసుకున్నట్లు తనకు ఫిర్యాదులందాయని తెలిపారు. డెలివరీ బాయ్స్ తీసుకుంటున్నారని తెలిపారు. ఇది తొలిహెచ్చరికగా వదిలేస్తున్నట్లు చెప్పారు. మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే నోటీసులు లేకుండా ఏజెన్సీని సీజ్ చేస్తామన్నారు. అధిక ధరలు తీసుకుంటే తనకు, రెవెన్యూ అధికారులకుగా ని సమాచారం అందించాలన్నారు. అన్ని ఏజెన్సీలకు ఈ నిబంధన వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు

- మోతె వ్యవసాయాధికారిణి రజిని
- పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకం పంటల పరిశీలన


మోతె : రైతులకు సుడోమోనాస్ పంపిణీ చేస్తున్న ఏఓ రజిని


నడిగూడెం: శ్రీవరి సాగు పద్ధతిని పరిశీలిస్తున్న ఏఓ జానిమియా

మోతె : సేంద్రియ వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడులు సాదించుకోవచ్చునని మండల వ్యవసాయాధికారిణి పి.రజిని అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నీలిమా డార్డెన్ వద్ద వర్మికంపోస్టు తయారీ పదార్థాలను రైతులకు అందజేసి అనంతరం ఆమె మాట్లాడుతూ పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకం కింద రైతులకు ఎంపిక చేసి సేంద్రియ వ్యవసాయం చేయడం జరుగుతుందన్నారు. వర్మీకంపోస్టు తయారు చేసుకోవడడం కోసం సుడోమోనాస్, ఫాస్ఫోబాక్టీరియా, వర్మి బెడ్ అందిస్తున్నట్లు చెప్పారు. సేంద్రియ వ్యవసాయం సాగు చేసుకుంటే భూమి దెబ్బతినకుండా పంట దిగుబడిలో కూడా మంచి లాభాలు పొందవచ్చు అన్నారు. సేంద్రియ వ్యవసాయం సాగు చేసేందుకు మండలంలో 50మంది రైతులను క్లస్టర్‌గా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ ఉషా, రైతులు సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉపేందర్,సత్యనారాయణ,శేషుబాబు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి :ఏఓ

నడిగూడెం : రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ సాగుకు మొగ్గు చూపాలని వ్యవ సాయ అధికారి జానిమియ కోరారు. మండలంలోని రత్నవరం, తెల్లబల్లి గ్రామాల్లో సేంద్రియ వరి క్లస్టర్ పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకం కింద సాగు చేస్తున్న రైతు పల్లి సంజీవరెడ్డి శ్రీవరి సాగు నాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి నాటుకు ముందు దమ్ములో వర్మికంపోస్టు , వేప పిండి, జీవ ఎరువుల వాడు కోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ వినోద, ఎంపీటీసీ నారాయణరావు, కొల్లు వీరయ్య, చుక్కబాబు, చంద్రమౌళి, దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

' అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలి'

నడిగూడెం : మండల కేంద్రంలోని బస్టాండ్ స్థలాన్ని కొందరు అక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఖాదర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకుడు కాసాని గోపినాథ్ మాట్లాడుతూ ఇటీవల కొత్త రోడ్డు నిర్మాణం కోసం రోడ్డు కు ఇరువైపులా ఉన్న వాటిని తొలగించి రోడ్డు నిర్మాణం చేశారన్నారు. దీంతో వాహనదారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మునగాల : పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను మండల కేంద్రంలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లపాటి ప్రమీల, జడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, ఓరుగంటి రవి, ఫాతీమా, కృష్ణారెడ్డి, వీరబాబు, రవీందర్‌రెడ్డి, జహంగీర్, పీర్ సాహెబ్, నాగేశ్వరరావు, రంగారావు, సురేష్, అల్లాబక్ష్, జాఫర్ పాల్గొన్నారు.

ఆయకట్టు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి



డ్రిప్ పరికరాలను పరిశీలిస్తున్న శశిధర్‌రెడ్డి,

కోదాడ, నమస్తే తెలంగాణ / అనంతగిరి : సాగర్ ఆయకట్టు చివరి ప్రాంతంలోని కోదాడ రైతులు సంప్రదాయ పంటలను విడి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి స్పష్టం చేశారు. అనంతగిరి మండలంలో బుధవారం తన వ్యవసా య క్షేత్రంలో ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బిందు సేద్యంతో సాగు చేస్తున్న తన పండ్ల తోటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిందు సేద్యానికి పలు సబ్సిడీలను అందించి రైతులను ఆదుకుంటుందన్నారు. దీనితో పాటు కోల్డ్ స్టోరేజీలకు, నీటికుంటలకు కూడా ఆర్థిక సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. నీటికుంటలకు రైతులు ₹ 75 వేలు జమచేస్తే ₹ 1.50 లక్షలు ఇస్తుందన్నారు. కోల్డ్ స్టోరేజీలకు రైతులు ₹ 1.20 కోట్లు వెచ్చిస్తే ₹ 4 కోట్లు సబ్సిడీ అందిస్తుందన్నారు. తాను పండ్ల తోటల పెంపకంపై చత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాల్లోని తోటలను పరిశీలించిన తర్వాతే తన వ్యవసాయ క్షేత్రంలోని 20 ఎకరాల్లో నుంచి 4 ఎకరాల్లో జామ సాగుచేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుచేశానన్నారు. సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారి రవి నాయక్, చిలుకూరు, కోదాడ మండలాల ఉద్యానవన శాఖ అధికారులు ఇస్మాయిల్‌తో పాటు కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ ఉన్నారు.

'పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి'

మోతె : పశువులకు వచ్చే వివిధ రకాల వ్యాధుల నివారణకు ఈ టీకాలు తప్పకుండా వేయించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ బీక్యానాయక్ అన్నారు. మండలంలోని కూడలి, సర్వారం గ్రామంలో బుధవారం గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడారు. ఈ వ్యాధి సోకిన పశువులకు నోరు చేడిపోవడం, కడుపులో వ్యాధి సోకి పశువులు బక్కచికిపోవడం, మేత సరిగ్గా మేయకపోవడం, వ్యాధులు సోకడంతో పశువులు మరణించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి నివారణకు తప్పకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. దీనికి ప్రభుత్వం ముందస్తుగా గాలికుంటు నివారణ టీకాలు ఉచితంగా వేస్తున్నట్లు చెప్పారు. ఈ గ్రామంలో 118 మంది రైతులకు సంబంధించిన తెల్ల పశువులు, 295, నల్లపశువులు 116 వాటికి టీకాలు వేసినట్లు తెలిపారు.


పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ బీక్యానాయక్



పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు అందజేత

పాలకవీడు : పశువులకు గాలికుంటు వ్యాధి సోక కుం డా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి ఎన్. శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని నాగిరెడ్డిగూడెంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వల్ల పశువుల్లో పాల దిగుబడి బాగా తగ్గిపోతుందని, శరీరం పైన పుండ్లు ఏర్పడుతాయని రైతులు వ్యాధి లక్షణాలను త్వరగా గమనిస్తే నివారించవచ్చునని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందజేసే టీకాలను పశువులకు వేయించి పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గోపాల మిత్రులు రాములు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.


పాలకవీడు : గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్న శ్రీకాంత్

మేళ్లచెర్వు : మండల పరిధిలోని హేమ్లాతండాలో బుధవారం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 680 పశువులకు టీకాలు వేసి చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మురళి, ఖాజామియా, నజీర్, భగవాన్, జోష్ రాజ్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని రాంపురం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసినట్టు పశువైద్యాధికారి రవినాయక్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని 27 ఆవులకు, 498 బర్రెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందజేసే టీకాలను పశువులకు వేయించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చింతమళ్ల సైదులు, సిబ్బంది మురళి, పద్మ, సైదులు, లింగయ్య పాల్గొన్నారు.

చింతలపాలెం : పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని టీకాలు చేయించాలని పశు వైద్యాధికారి డాక్టర్ మధు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల యజమానులు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందుగానే టీకా లు వేయించి తగు జాగ్రతలు వహించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోనె లక్ష్మీఅంకయ్య, పశు వైద్య సిబ్బంది మోషయ్య, రమాకాంత్, బ్రహ్మం చారి, రైతులు, నాయకులు పాల్గొన్నారు.


మేళ్లచెర్వు : పశువులకు చికిత్స నిర్వహిస్తున్న సిబ్బంది


చింతలపాలెం : గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్న డాక్టర్ మధు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గరిడేపల్లి : మండలంలోని కల్మల్‌చెర్వులో గల 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా గురువారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు గరిడేపల్లి విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని కల్మల్‌చెర్వు, గంగానగర్, గానుగుబండ, కొండాయిగూడెం, చెవ్వారిగూడెం, సోమ్లాతండా, శీత్లాతండా, లంబాతండావాసులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి : సర్పంచ్ వెంకట్‌రెడ్డి

పాలకవీడు : గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్యం ప్రతీ ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ భూషిపల్లి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడుగుంట్లపాలెంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో స్వచ్ఛతను పాటించాలని దీనిలో మహిళలదే ప్రధాన పాత్ర అని అన్నారు. అనంతరం నిర్వాహక కమిటీ సభ్యులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి తక్కువ ఖర్చుతో పంచాయతీ అభివృద్ధి, పలు థీమాటిక్ అంశాలపై వార్డు సభ్యులకు, అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, నాగపద్మజ, ప్రధానోపాధ్యాయుడు సీ.హెచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కిష్టపాటి పద్మ, వార్డు సభ్యులు, ఆశవర్కర్లు, సమభావన సంఘం మహిళలు పాల్గొన్నారు.

గిరిజన రైతులు, అటవీ అధికారుల మధ్య ఘర్షణ

- న్యాయం చేయాలని కోరుతున్న బాధితులు

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ గ్రామపంచాయతీ శివారులో గిరిజన రైతులకు, అటవీ శాఖ అధికారుల మధ్య బుధవారం ఘర్షణ జరిగింది. గిరిజన రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. చెర్వు తండాకు చెందిన రమావత్ అంబాలీకి సర్వే నంబర్ 346 అటవీ భూమిలో గతంలో రెండు ఎకరాలను ప్రభుత్వం అందజేసింది. ఇతనితో పాటు పలువురి రైతులకు ఇదే సర్వే నెంబర్‌లో భూములను అందజేశారు. బుధవారం అంబాలీ కుటుంబ సభ్యులు తమ భూమిని జేసీబీ సహాయంతో చదును చేస్తుండగా సమాచారం అందుకున్న అటవీ అధికారులు ఈ భూమి అటవీశాఖకు చెందినది దీనిపై రైతుకు ఎటువంటి హక్కులేదని రైతును దుర్భషలాడుతూ పిడిగుద్దులు గుద్దారని దీంతో సమీప రైతులు ఘర్షణ జరుగుతున్న ప్రాంతానికి చేరుకొని అటవీ అధికారులకు ఎదురు తిరగడంతో వెనక్కు మళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన భూరికార్డుల ప్రక్షాళనలో సైతం తమకు 1బీ ఫాం అందజేశారని సంబంధిత పత్రాలను చూపారు. అటవీ శాఖా అధికారుల దౌర్జన్యంపై జిల్లా అధికారులకు విన్నవిస్తామని, వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతామని తెలిపారు.


రైతుకు అధికారుల మధ్య జరుగుతున్న వాగ్వాదం

తహసీల్దార్ పద్మావతి వివరణ

ఈ విషయమై తహసీల్దార్ పద్మావతి వివరణ కోరగా అది సర్వే నెంబర్ 346లో ఉన్న భూమి రెవెన్యూ భూమిగా రికార్డులలో ఉందని ప్రభుత్వం రైతులకు అందజేసిన విషయం వాస్తవమేనని ఇటీవల రైతులకు 1 బీ ఫాంలను కూడా అందజేసినట్లు తెలిపారు. మండలంలో పలు గ్రామాల్లో అటవీ, రెవెన్యూ భూముల విషయంలో కొంత సందిగ్ధత ఉందని సర్వే చేసిన సమయంలో అటవీ శాఖా అధికారులకు సమాచారం అందించినా వారు రాలేదని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు సమగ్ర సమాచారం తెలిపామని అన్నారు.

ఎవరిపైనా దాడి చేయలేదు

జాన్‌పహాడ్ గ్రామశివారులో సర్వే నంబర్ 346 లో ఉన్న భూమి అటవీ భూమిగా రికార్డుల్లో ఉంది జీపీఆర్ఎస్ ద్వారా కూడా ఇదే విషయం నిర్ధారితమవుతుంది. అటవీ భూములను ఆక్రమించుకుంటున్న వారిని అడ్డగించామే కాని దాడి చేయలేదు.

-కరుణాకర్, డిప్యూటీ ఫారెస్ట్ రెంజ్ అధికారి, హుజూర్‌నగర్

పీఆర్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్, నమస్తేతెలంగాణ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పీఆర్టీయూ క్యాలెండర్, డైరిను పీఆర్టీయా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లు రాం బాబు, జితేందర్, ఎంపీడీఓ శంకర్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవుడు, ఉపేందర్, మన్నెం వెం కట్‌రెడ్డి, మాతంగి ప్రభాకర్, తీగల నరేష్, కోటయ్య, వలీ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, షర్మిల, వీరమ్మ, సీత, శ్రీను, సురేష్, వెంకటరమణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాంబాబు, జితేందర్

నేరేడుచర్ల : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ నిరంతరం కృషిచేస్తుందని పీఆర్టీయూ మండ ల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమావత్ దీప్లానాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పీఆర్టీయూ డైరిని, క్యా లెండర్లను ఎంపీడీఓ నాగపద్మజ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ సీపీఎస్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, 11వ పీఆర్సీలో ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ జ్యోతి లక్ష్మి, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పి.ఉపేందర్‌రెడ్డి, నాయకులు, ఇంజమూరి కాటయ్య, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, విజయ, పద్మావతి, నర్సింహాస్వామి, దామోదర్‌రెడ్డి, సైదిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, పీఆర్టీయూ కార్యాలయ స్థలదాత దొండపాటి అప్పిరెడ్డి, కట్టా మాధవి, శివలీల, సైదా పాల్గొన్నారు.


మేళ్లచెర్వు : డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ

మేళ్లచెర్వు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘ డైరీ, క్యాలెండర్లను ఎంపీడీఓ అప్పారావు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ సైదానాయక్, భూక్యా చోక్లానాయక్, రాంబాబు, పొనగండ్ల భాస్కర్‌రెడ్డి, నాగిళ్ల నర్సింహారెడ్డి, అనీల్‌కుమార్, ఖాసీం, శ్రీరాం, సైదిరెడ్డి పాల్గొన్నారు.


జడ్పీహెచ్ఎస్‌లో రికార్డులను పరిశీలిస్తున్న స్టేట్ మానిటరింగ్ టీం సభ్యులు

కీతవారిగూడెం జడ్పీహెచ్ఎస్‌ను పరిశీలించిన స్టేట్ మానిటరింగ్ టీం

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్టేట్ మానిటరింగ్ టీం సభ్యులు శ్రీనివాసరావు, పరమేశ్వర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తరగతుల నిర్వాహణ, నిరంతరం సమగ్ర మూల్యాంకనం అమలు, విద్యార్థుల పుస్తకాల బ్యాగ్‌ల బరువు, విద్యార్థుల కనీస సామర్థ్యాలు (3ఆర్స్)లను, అలాగే విద్యార్థుల ప్రీ టెస్ట్, పోస్ట్‌టెస్ట్‌ల సమాధాన పత్రాలను పరిశీలించారు. అనంతరం నిరంతరం సమగ్ర మూల్యాంకనంపై ఉపాధ్యాయుల అభిప్రాయం, బోధనేతర పనులు అప్పగించడం వల్ల కలిగే ఇబ్బందులను, రిజిష్టర్లు, రికార్డుల నిర్వాహణలో ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నావళి ఇచ్చి సమాధానాలను స్వీకరించారు. వారి వెంట ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

హుజూర్‌నగర్‌టౌన్ : మండలంలో ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని ఈఓపీఆర్డీ విజయశ్రీ అన్నారు. బుధవారం మండలంలోని కరక్కాయలగూడెంలో ఇంటి పన్నుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు విజయలక్ష్మి, శ్రీవిద్య, ఉపేందర్, సత్యనారాయణ, గిరిజాకుమారి పాల్గొన్నారు.

దివ్యాంగుల బస్‌పాస్ పంపిణీ

చింతలపాలెం : మండల పరిధిలోని దొండపాడులో దివ్యాంగుల బస్‌పాస్‌ల పంపిణీ కార్యక్రమం వీహెచ్‌పీఎస్ మండల ఉపాధ్యక్షురాలు నరాల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కోదాడ బస్ డిపో సిబ్బంది సత్యనారాయణ మండల పరిధిలోని దొండపాడు గ్రామపంచాయతీలో నాల్గవ విడతగా 28మంది దివ్యాంగులకు బస్‌పాసులను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేశాల పద్మ, దశరథ రామయ్య, వైస్ ఎంపీపీ మదిర సత్యనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ మదిర వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సత్యం, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

గ్రూప్-1 లో ప్రతిభ చాటిన ఉపాధ్యాయుడికి సన్మానం

మేళ్లచెర్వు : ఇటీవల విడుదలైన గ్రూప్-1 పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని కందిబండ ఆవాసం కిందితండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొండపల్లి శ్రీరాం జిల్లా ఉపాధి కల్పనాధికారిగా ఎంపికయ్యారు. బుధవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీరాంను ఎంఈఓ సైదానాయక్ పూలమాలలు, శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎంసీల బలోపేతానికి చొరవ చూపాలి : ఎంఈఓ

మేళ్లచెర్వు : ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీల బలోపేతానికి ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. బుధవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో 'మన బడి-యాజమాన్య కమిటీ మండలస్థాయి శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఎస్ఎంసీ కమిటీ పాఠశాలలో భౌతిక వనరులతో పాటు ఎన్‌రోల్‌మెంట్ ఎక్కువగా ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో ఆర్పీలు నాగేశ్వర్‌రావు, బుల్లయ్య, ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడిగా నరేష్

గరిడేపల్లి : బీజేపీ అనుబంధ సంఘమైన ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడిగా మండలంలోని పొనుగోడుకు చెందిన కొండి నరేష్‌ను నియమించి ఈ మేరకు నియామక పత్రాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు తాడోజు సత్యేంద్రాచారి బుధవారం అందజేసినట్లు విలేకరులకు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, మండలాధ్యక్షుడు సురేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రంగస్థల కళాకారుల నూతన కమిటీ

మఠంపల్లి : నియోజకవర్గ స్థాయి రంగస్థల కళాకారుల నూతన కమిటీ ఎన్నిక బుధవారం జ్యోతిప్రకాష్ యువజన నాట్యకళామండలి కార్యాలయంలో ఎన్నుకున్నట్లు కళానాట్యమండలి అధ్యక్షుడు బోనగిరి ప్రకాష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటీని ఎన్నుకొని భవిష్యత్తు కార్యక్రమాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు గుంటి పిచ్చయ్య, పశ్యా గోపిరెడ్డి, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యానవన శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి



ఉద్యానవన శాఖ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న శశిధర్‌రెడ్డి

కోదాడ, నమస్తే తెలంగాణ : నియోజకవర్గ రైతులు ఉద్యానవనశాఖ కార్యాలయ సేవలు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి కోరారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వసతి గృహంలో బుధవారం ప్రాంతీయ ఉద్యాన శాఖ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉద్యానవన రైతులు ప్రాంతీయ కార్యాలయనికి వచ్చి అవసరమైన వివరాలు అడిగి తె లు సుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీల పై దృష్టి సారించి రై తు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావు, నాగేశ్వరరావు, గోవిందరావు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

‘ఎంబీసీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యం’



మాట్లాడుతున్న వంటిపులి నాగరాజు

కోదాడటౌన్ : బడుగు, బలహీన వర్గాల కోసం పాటు పడుతూ బీసీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఎంబీసీ కులాల సూర్యాపేట, నల్లగొండ జిల్లాల అధ్యక్షుడు వంటిపులి నాగరాజు, కొండూరు సత్యనారాయణ లు పేర్కొన్నారు. పట్టణంలో నాగరాజు స్వగృహలో బుధవారం నిర్వహించిన ఎంబీసీ కులాల ఉమ్మడి నల్లగొండ జిల్లా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన అనతి కాలంలోనే అల్ప సంఖ్యాక వర్గాల వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఎంబీసీ కులాల వారికి స్వయం ఉపాధి పథకాల్లో బ్యాంకులతో ఎలాంటి సంబంధం లేకుండా పరిమితి రుణాల్లో భారీగా రాయితీ పెంచి దేశంలోనే సంక్షేమ రంగంలో నెంబర్ వన్‌గ తెలంగాణ సర్కార్ నిలిచిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2010 నుంచి 2014 వరకు బీసీ సంక్షేమానికి 7029 కోట్లు కేటాయిస్తే, తెలంగాణ ప్రభుత్వం 2015 నుంచి 2017 వరకు రూ. 4 454 కోట్లు కేటాయించిందన్నారు. ఎంబీసీ కులాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాధాకృష్ణమూర్తి, గోవిందరావు, మౌలా న, రంగా, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్‌నాయక్‌కు సీఐ రవి అభినందన



ఆనంద్‌నాయక్‌ను అభినందిస్తున్న గ్రామీణ సీఐ రవి

కోదాడ టౌన్ : కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఏఎస్‌ఐగా ఉద్యోగోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఆనంద్‌నాయక్‌ను గ్రామీణ సీఐ రవి బుధవారం అభినందించారు. ఈ సందర్భగా సీఐ రవి మాట్లాడుతూ తమ స్టేషన్‌లో ఉత్తమమైన సేవలందించి ఉద్యోగోన్నతిపై వెళ్లడం అభినందనీయమన్నారు. అనంతరం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆనంద్‌నాయక్‌ను శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. హుజూర్‌నగర్ స్టేషన్‌లో ఉత్తమ సేవలందించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సత్కరించిన వారిలో ఎస్‌ఐ డాక్యా, సిబ్బంది ఉన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

- మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత
- పలు మండలాల్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



కోదాడ టౌన్ : సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత



కోదాడటౌన్ : మొక్కలు నాటుతున్న బీసీ సంఘం నాయకులు



నడిగూడెం : పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు



అనంతగిరి : పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్వేరోస్ సభ్యులు

కోదాడటౌన్ : భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే సేవలు చిరస్మరణీయని మున్సిపల్ చైర్‌పర్సన్ వంటిపులి అనిత అన్నారు. స్వేరోస్ కోదాడ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం నిర్వహించిన సావిత్రి బాయి జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. సావిత్రి బాయి పేదలకు ,రోగులకు సేవలందించిన మహానీయురాలన్నారు. నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కంభంపాటి శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

స్థానిక లక్ష్య డిస్టెన్స్ కళాశాలలో బుధవారం ఏఐఎస్ఎఫ్ ప్రా ంతీయ కమిటీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శివరామయ్య ఆమె చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కా రింగుల అంజిగౌడ్, మేకల శ్రీనివాసరావు, కొండలు, స్వాతి, లలిత, నరేష్, రాకేష్, నవీన్, ఉపేందర్, సతీష్, శ్రావణి,విజయ పాల్గొన్నారు.

ఎంబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

ఎంబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వంటిపులి అనిత, ఎంబీసీ సంక్షేమ సంఘం సల్లగొండ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, నాగరాజు, ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో..

స్థానిక మహాత్మా జ్యోతి బాపూలే బీసీ గురుకుల పాఠశాలలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో రంజిత్‌రెడ్డి, గురుస్వామి, స్వాతి విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం, కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో బీసీ సంఘం అనంతరాపు బ్రహ్మం, సత్యనారాయణ, నాగేశ్వరావు, మండవ చంద్రయ్య, గోపాల్, సార్యానారాయణ,శ్రీనివాస్, పాల్గొన్నారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో జయవాణి, శ్రీదేవి, కరుణలత, మీనాక్షి, మమత, నీరజ, పద్మావతి పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సావిత్రబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం మండ లాధ్యక్షుడు మే కల వీరబాబు కేశబోయిన మురళీ కృష్ణ, ఎస్ఓ మల్లీశ్వరి, వీరేష్, గోవర్ధన్, మల్లికార్జున్, కరుణాకర్ పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : కలకోవ గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాసాని మల్లయ్య ఆ ధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ చి ర్రా శ్రీనివాస్, వెంకన్నగౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాం బాబు పాల్గొన్నారు.

చిలుకూరులో.

చిలుకూరు : మండలకేంద్రంలోని మానవ వనరుల భవనంలో ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను బోధించిన ఆమెను ఛాత్రోపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అనంతరం కొండాపురం పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు నాగమణిని సన్మానించారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కొల్లు దామోదర్‌రావు, ఎంఈఓ సైదానాయక్, ప్రధానోపాధ్యాయులు చలసాని శేఖర్, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోతెలో..

మోతె : మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అలాగే ఉత్తమ సేవలం దించిన కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిణి ధనలక్ష్మీ, ఆంగ్లం ఉపాధ్యాయరాలు శ్రీదేవి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్‌రావు, శ్రీదేవి, పల్లె అనిల్‌కుమార్, సుల్తాన్, జి.శైలజ, నరేందర్, ధనలక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి:మండల కేంద్రంలో స్వేరోస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు గుడుపూరి తిరుపతిరావు మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయిని నేటి తరం ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షులు రాజేష్, ఉపేందర్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, సైదులు, సైదమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరు: ఉపాధ్యాయురాలు నాగమణికి సన్మానం



మోతె :ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs



Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver
c. Gold d. None

14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



ఆడబిడ్డలకు అండగా 'కళ్యాణలక్ష్మి'

- ప్రభుత్వ పథకాలను చెప్పుకొని ధైర్యంగా తిరిగేది టీఆర్ఎస్ ఒక్కటే
- రూ.1.35కోట్ల చెక్కుల పంపిణీలో మంత్రి జగదీష్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, నమస్తేతెలంగాణ : ఆడబిడ్డ పుట్టిన నాటి నుంచి పెళ్లి చేసే వరకు తల్లిపడే ఆరాటం అంతా ఇంతా కాదని, తల్లులు తమ బిడ్డల పెళ్లి కోసం డబ్బు లేక బాధపడొద్దనే సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన 196మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద రూ.1,35,89,284 నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలకు మొఖం చూపించి తిరగలేకపోయారని, కానీ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఎన్నికల హామీలను మూడు ఏళ్లలో అమలు చేసి ఎన్నికల్లో ఇవ్వని హామీలను అమలు చేస్తున్నది ఒక్క టీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. అందుకే రాష్ట్రంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు గ్రామాల్లో ధైర్యంగా తీరుగుతున్నారన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఎన్నికల హామీ కాదని, రాష్ట్రంలో ఆడబిడ్డలపై జరుగుతున్న సంఘటనలు, వివక్షను చూసి సీఎం కేసీఆర్ ఇంటికి పెద్దలా ఆడబిడ్డల పెళ్లీలు ప్రభుత్వం చేయాలని నిర్ణయించి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు.

తల్లిపేరుమీదనే చెక్కులు...

ఆడబిడ్డ పుట్టిన నాటి నుంచి పెళ్లి చేసే వరకు వారి బాధ్యత తల్లిపైనే ఎక్కువ ఉంటుదని, అందుకే ఆ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలనే పెళ్లి కూతురు తల్లిపేరు మీద ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. సమాజంలో ఒక కుటుంబం బాగుపడిందంటే ఆ ఇంటి పెత్తనం మహిళ చేతిలో ఉన్నప్పుడు మాత్రమేనని అన్నారు. అందుకే సీఎం కేసీఆర్ తల్లి పేరుమీద చెక్కులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెళ్లైన తరువాత ఆ బిడ్డ మొదటి బిడ్డకు తల్లి కావాలంటే డెలివరీ ఖర్చులు తల్లిదండ్రులే బరాయించాలి. ప్రైవేట్ దవాఖానలో చూపించాలని అత్తింటి వారు ఆర్డర్లు వేస్తారని, ప్రైవేట్ దవాఖానలో రూ.వేలు ఖర్చు పెట్టి చూపించే స్తోమత లేని తల్లిదండ్రులు అప్పులు చేసి మరి ప్రైవేట్ దవాఖానల్లో చూపిస్తారని అన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి రావడంతో రాష్ట్రం ఏర్పడిన తొలి నాటి నుంచే ప్రభుత్వ దవాఖానలను మెరుగు పరిచి డెలివరీల సంఖ్య పెంచాలని నిర్ణయించారన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీ అయ్యే ప్రతి ఒక్కరికి రూ.12వేల నగదుతోపాటు 16 రకాల వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇవన్నీ ఎన్నికల కోసమో... ఓట్ల కోసమో... సీఎం కేసీఆర్ చేయడం లేదని, ఆడబిడ్డల సంక్షేమం కోసమే తాపత్రయ పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో పుట్టే ప్రతి బిడ్డ మంచి ఆరోగ్యంతో పుట్టాలని గర్భిణులకు పౌష్టిక ఆహారం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సంక్షేమ వసతి గృహాల్లో సైతం 40ఏళ్ల నుంచి పురుగుల అన్నం పెడుతున్నారని, రాష్ట్ర మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడంతో క్షణం ఆలోచించకుండా సన్నబియ్యం పెట్టడం ప్రారంభించారని అన్నారు. ఎవరికి సమస్య ఉన్నా... అవి నా కుటుంబ సభ్యుల సమస్యలే అని వాటిని పరిష్కరించేందుకు ఓ కుటుంబ పెద్దలా తపనపడే వ్యక్తి సీఎం కేసీఆర్ అని గుర్తు చేశారు. గ్రామాల్లో తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం పోయే ఆడబిడ్డల కోసం మిషన్‌భగీరథ, రాత్రనక... పగలనక మోటారు పెట్టడానికి వెళ్లిన ఇంటి పెద్ద తిరిగి క్షేమంగా వస్తాడో... లేదోననే భయం లేకుండా ఉండడానికే రైతులకు 24గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందినట్లని, వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. కలెక్టర్ సురేంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేసీ సంజీవరెడ్డి, ఆర్డీఓ మోహన్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ పిన్నమనేని కోటేశ్వర్‌రావు, ఎంపీపీలు భూక్యా పద్మ, కల్పగిరి యశోద, బాషా తదితరులు పాల్గొన్నారు.



ఉత్తర ప్రగల్భాలు మానుకో..

- ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌కు స్థానం లేదు
- విలేకరుల సమావేశంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి, నమస్తేతెలంగాణ : ఏవో గొప్ప పనులు చేసినట్లుగా ఉత్తర ప్రగల్భాలు పలకడం మానుకోవాలని, అధికారం వస్తుందనే భ్రమలో ఉత్తంకుమార్ రెడ్డి మునిగిపోతున్నారని, 24గంటల విద్యుత్‌పై విమర్శలు చేసే వారిపై విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కనీసం నల్లగొండలో ఒక సమావేశం ఏర్పాటు చేయలేదు కానీ.. అధికారంలోకి వస్తామని కలలు కంటుండడంపై ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ప్రతిపక్షాలు అంటే ప్రభుత్వాలు చేసే పనులపై సద్విమర్శలు చేస్తే బాగుంటుంది తప్పా... అభివృద్ధిని అడ్డుకోజూస్తూ విమర్శలు చేయడం, ప్రజలకు మంచి జరుగొద్దని ఆకాంక్షిస్తే టెర్రరిస్టులు కూడా కాంగ్రెస్ కంటే తామే నయం అనుకుంటారని అన్నారు. ప్రధానంగా రైతులపై కాంగ్రెస్‌కు ఎందుకింత అక్కసు అని ప్రశ్నించారు. విద్యుత్ సరఫరా ఘనత నిజంగా కాంగ్రెస్‌దే అయితే... సోనియా గాంధీ


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

దీనికి మార్గం వేసినట్లైతే మరి 2014లో జరిగిన ఎన్నికల సమయంలో కనీసం ఒక్క ప్రసంగంలో కానీ... మీ మ్యానిఫెస్టోలో కాని ఎందుకు చెప్పలేదన్నారు. ఎన్నికల ముందు కేసీఆర్ వంద సభల్లో విద్యుత్‌పై చెప్పారని గుర్తు చేశారు. 2014 ఎన్నికలకు మీరిచ్చిన మ్యానిఫెస్టో ఎంటీ..? అంతకు ముందు పదేళ్ల పాలనలో ప్రజలకు మీరు ఒరగబెట్టిందేమిటి? అందుకే ప్రజలు మిమ్ముల్ని(కాంగ్రెస్‌ను) తిరస్కరించింద్రని అన్నారు.

ప్రజలు అంత అమాయకులు కాదని, మీరు దద్దమ్మలు కాబట్టే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎక్కడ కూర్చోబెట్టాలో అక్కడే కూర్చబెట్టిందని అన్నారు. ప్రజలు చైతన్యంతో ఉద్యమం చేసి కేసీఆర్ వ్యూహంతో రాష్ట్రాన్ని సాధించుకోగా ప్రజలు ఊహించిందాని కంటే అధనంగా రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందన్నారు. మీకు అధికారం రావాలని కోరికలు ఉండొచ్చు.. అయితే ప్రజలకు ఆ ఆలోచన లేదని, మళ్లీ బండ రాళ్లను, ముళ్ల కంపను నెత్తిన ఎత్తుకోవాలని ఎవరూ అనుకోరని, మీ అంత అజ్ఞానులు ఇంకొకరు ఉండరని ఎద్దేవా చేశారు. దమ్ముంటే పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సొంత జిల్లాలోని తన నియోజకవర్గంలో గెలవాలని సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ, 2 పార్లమెంట్ సీట్లు టీఆర్ఎస్ కైవసం చేసుకొని గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. ఇప్పటికైనా అభివృద్ధిని ఆహ్వానించి రైతాంగం తరపున ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. 60ఏళ్ల వారి పాలనలో కక్ష్యగట్టి వ్యవసాయాన్ని నాశనం చేసిన పద్ధతులు వారి మాటల్లోనే అర్థం అవుతున్నాయన్నారు. సమావేశంలో సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బడుగుల లింగయ్యయాదవ్, గన్నారెడ్డి, ప్రకాష్, ఆనంద్, లవకుశ, నాగిరెడ్డి, నర్సింహారావు, భాషా పాల్గొన్నారు.

'కాకతీయ మిషన్'తో చెరువులకు జీవం

• ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ కోటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్ : గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా గ్రామాలకు జీవనాధారమైన చెరువులు, కుంటలు పూర్తిగా ఆనవాలు కోల్పోవడంతో సీఎం కేసీఆర్ నేతృత్వంలో మిషన్ కాకతీయ పథకంతో చెరువులు, కుంటలు జీవం పోసుకుంటున్నాయని ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ పిన్నెని కోటేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగాలలో బ్రహ్మదేవరకుంట, ఎర్రకుంట చెరువులకు మిషన్ కాకతీయ పథకంలో భాగంగా పూడికతీత పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 7 ఎకరాల విస్తీర్ణం గల బ్రహ్మదేవర కుంటకు రూ.14.55లక్షలు, 6ఎకరాల విస్తీర్ణం గల ఎర్రకుంట చెరువుకు రూ.15.65లక్షలు పూడిక పనులతోపాటు, చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మలయావతి, ఎంపీటీసీ రమేష్, మాజీ ఎంపీపీ రామానుజమ్మ, స్వర్ణ, కృష్ణ, దుర్గయ్య, సైదులు, గాంబీర్, జార్జీ, శ్రీను, ఐబీ ఏఈ లింగయ్య, ప్రభాకర్, గుత్తేదారులు రాంబాబు, వెంకన్న, రైతులు పాల్గొన్నారు.



లింగాలలో చెరువు పూడికతీత పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలి

• మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రవళికాప్రకాష్



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ గండూరి ప్రవళికాప్రకాష్

చివ్వెంల : ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికాప్రకాష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దురాజ్‌పల్లి ఆవాసం రాంకోటితండాలోని చార్లెట్ హోమ్ అనాథాశ్రమంలో సూర్యాపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రాచర్ల కమలాకర్, యువజన నాయకులు చల్లా లక్ష్మీకాంత్ అనాథలకు దుప్పట్లు పంపిణీతోపాటు సిమెంట్ బెంచీల బహూకరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు సమాజంపై సేవా గుణం కలిగి ఉండాలన్నారు. ఆశ్రమ నిర్వాహకులు జాటోతు డేవిడ్‌రాజు రంగమ్మలను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, సబిత, వినోద్, రమేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జాతీయ ప్రార్థనకు రావాలని మంత్రి జగదీశ్‌రెడ్డికి ఆహ్వానం



జాతీయ ప్రార్థనా దినోత్సవానికి మంత్రిని ఆహ్వానిస్తున్న క్రైస్తవులు

బొడ్రాయిబజార్ : సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఈ నెల 5న నిర్వహించే జాతీయ ప్రార్థన దినోత్సవానికి రావాలని సీసీటీ ఉమ్మడి జిల్లాల చైర్మన్, నల్లగొండ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేకల భద్రాద్రి బుధవారం స్థానిక మంత్రి నూతన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి జగదీశ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రికి ఉమ్మడి జిల్లాల క్రైస్తవ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని ఆహ్వానించిన వారిలో సీసీటీ నల్లగొండ చైర్మన్ మర్రి రాజు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రవళికాప్రకాష్, కోదాడ మార్కెట్ డైరెక్టర్ భాస్కర్, బిషప్ జె.సుదర్శన్, సీసీటీ చైర్మన్ సుందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు జాకబ్, అశోక్, డేవిడ్‌రాజు, ఎన్.మోషయ్య, దేవసహాయం, మణిదాసు, చంద్రశేఖర్, యేసురత్నం ఉన్నారు.

క్రైస్తవుల అభివృద్ధికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి

సూర్యాపేటటౌన్ : గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ క్రైస్తవుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా కో-చైర్మన్ పాస్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఈ నెల 5న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ కౌన్సిల్ సమక్షంలో నిర్వహించే ఒక్కరోజు ప్రార్థనా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలోని మహిమా ప్రార్థనా మందిరంలో సంబంధిత కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. బంగారు తెలంగాణ, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు దిగ్విజయం కావాలని ప్రతి క్రైస్తవుడు ప్రార్థనలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్లు స్వర్ణరాజు, బందు, ప్రభుదాసు, లూకా, స్టిఫెన్, ఎలీషా, ఆశీర్వాదం, సమువేలు, చాంప్లా పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్‌కు టేబుల్ బహూకరణ



టేబుల్‌ను బహూకరిస్తున్న న్యాయవాది సత్యనారాయణపిళ్లై

బొడ్రాయిబజార్ : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాది, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వసంత సత్యనారాయనపిళ్లై తన తల్లిదండ్రులు శ్రీ.శే ఆదిలక్ష్మి, సైదులు జ్ఞాపకార్థం రూ.22వేల విలువ చేసే టేబుల్‌ను సూర్యాపేట బార్ అసోసియేషన్‌కు బుధవారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గుడిపూరి వెంకటేశ్వర్‌రావు, కొంపెల్లి లింగయ్య, ఉపాధ్యక్షుడు మల్లయ్య, కార్యవర్గ సభ్యుడు లింగయ్య, సీనియర్ న్యాయవాదులు టి.భిక్షమయ్యగౌడ్, టి.వేణుగోపాలరావు, జె.శశిధర్, అయోధ్య, రాంరెడ్డి, హసేన్, శంకరయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, వై.వెంకటబుచ్చేశ్వర్‌రావు, రామేష్, రామరాజు, వెంకటేశ్వర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

యల్లమ్మ మృతికి పలువురి నాయకుల సంతాపం

బొడ్రాయిబజార్ : పట్టణంలోని 19వ వార్డుకు చెందిన పాముల యల్లమ్మ మునగాల మండలం నర్సింహులగూడెం సాంఘిక సంక్షేమ వసతి గృహంలో హెడ్‌కుక్‌గా పని చేస్తూ మూడు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. ఈ మేరకు ఆమె భౌతికకాయాన్ని ఆయా పార్టీల నాయకులు, అధికారులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో వసతి గృహాల సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్.నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, బడుగుల లింగయ్యయాదవ్, ఉప్పల ఆనంద్, మారిపెద్ది శ్రీనివాస్, నెమ్మాది భిక్షం, కౌన్సిలర్ వల్దాసు దేవేందర్, తండు శ్రీనివాస్, చందుపట్ల పద్మయ్య, టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు ఎం.సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి హుస్సేన్ ఉన్నారు.

నేత్రదానం మహాదానం : రామయ్య

భానుపురి : నేత్రదానం మహాదానమని స్పందనా సేవా సంస్థ అధ్యక్షుడు వనమా వెంకట రామయ్య, ఆ సంస్థ క్రియాశీలక సభ్యుడు గుండా వెంకటప్పయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో చంద్రన్నకుంటలో నివాసం ఉంటున్న ఎస్‌కే సైదాబి గుండా వెంకటప్పయ్య నివాసంలో నేత్రదానా అంగీకార పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు అనేక మంది వివిధ దవాఖానాల్లో నేత్రాల కోసం అభాగ్యులుగా అర్రులు చాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవయవదానం పై ఆసక్తి ఉన్న వారు సెల్ నెం.9440735447, 9948536069లో సంప్రదించాలని కోరారు.

నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

బొడ్రాయిబజార్ : నేడు గురువారం పట్టణంలోని 2వ వార్డులో ప్రముఖ కంటి వైద్య నిపుణులతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

భూ పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

సూర్యాపేటరూరల్ : రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడుకోవాలని ఏఓ అరుణ అన్నారు. జాతీయ ఆహార భద్రతా మిషన్‌లో భాగంగా బుధవారం మండల పరిధిలోని తాళ్ల కాంపహడ్‌లో కంది, వరి పంటలను పరిశీలించి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఉచితంగా ఇస్తున్న 50 లీటర్ల క్లోరోపైపస్ పురుగు మందులను రైతులకు అందజేసి ఆమె మాట్లాడారు. అనంతరం క్లోరోపైపస్ మందు డబ్బాలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతు, ఏఈఓ ప్రణయ్, రైతులు కాశయ్య, రోషయ్య, నాగయ్య, లింగయ్య, రంగయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

రాజ్‌కుమార్‌కు రాష్ట్రస్థాయి పూలే అవార్డు

చివ్వెంల : ప్రముఖ పేరిణి నృత్యకారుడు సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలోని బీబీగూడెం గ్రామానికి చెందిన పేరిణి రాజ్‌కుమార్ బుధవారం వరంగల్ జిల్లా హన్మకొండ అంబేద్కర్ ఆడిటోరియంలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయిపూలే ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. పేరిణి రాజ్‌కుమార్ హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో పేరిణి నృత్య ప్రదర్శన చేసి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర వ్యాప్తంగా చాటారు. అంతే కాకుండా విదేశాల్లో సైతం భారతదేశం తరపున పేరిణి నృత్య ప్రదర్శన చేసినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పూలే అవార్డు అందుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు.



పూలే అవార్డు అందుకుంటున్న పేరిణి రాజ్‌కుమార్

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

సూర్యాపేటరూరల్ : గ్రామాల్లో రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారులు వేణుగోపాల్‌రావు, గోపి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బాలెంల, రేఖ్యానాయక్‌తండాలో పశువులకు గాలికుంటు టీకాలు వేసి వారు మాట్లాడారు. ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందిస్తున్న గాలికుంటు నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్, పశు వైద్య సిబ్బంది తిరుమలేష్, భాస్కర్, ప్రసాద్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం పట్టణ నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట పట్టణ మున్నూరుకాపు సంఘం కమిటీని ఆసంగం జిల్లా అధ్యక్షుడు పుట్ట కిషోర్ ఆధ్వర్యంలో నియమించారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడిగా గాలి రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా గోనె సందీప్‌కుమార కార్యదర్శిగా మామిడిశెట్టి అంజయ్య, కోశాధికారిగా నేతి సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సీనియర్ నాయకులు డేగల జనార్దన్, దంతాల రాంబాబు, హజారి రంగయ్య, బుక్క రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : మండల కేంద్రంలో పీటీఆర్‌టీయూ మండల సమావేశంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎంపీపీ పద్మ, జడ్పీటీసీ పిన్నెని కోటేశ్వర్‌రావుతో కలిసి ఆ సంఘం నాయకులు జితేందర్‌రెడ్డి, రాజశేఖర్, వెంకయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ రవి, హెచ్‌ఎం వెంకన్న, శ్రీనివాస్, గిరి, నరేందర్‌రెడ్డి, మధుసూదన్, వినోద్, దయాకర్, చాందుపాషా, దర్శన్, సురేష్, సైదులు పాల్గొన్నారు.

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని జేసీకి వినతి

సూర్యాపేట, నమస్తేతెలంగాణ : ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహంలో సౌకర్యాలు కల్పించకుండా బెదిరింపులకు పాల్పడుతున్న వార్డెన్ నవ్యపై చర్యలు తీసుకోవాలని వసతి గృహం విద్యార్థినిలు బుధవారం జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇచ్చే మెనును సక్రమంగా పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల విద్యార్థినిలు ఉండే వసతి గృహంలో బాత్రూం డోర్లు సరిగ్గా లేవని వార్డెన్‌కు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. వసతి గృహానికి కూరగాయలు సరఫరా చేసే వ్యక్తి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య పరమైన సమస్యలు చెప్పుకోవడానికి సైతం ఎవరు ఉండరన్నారు. మా సమస్యలు పరిష్కరించి వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకు ముందు గిరిజన అభివృద్ధి శాఖ అధికారి సంజీవరావుకు వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో రాజేశ్వరి, సుజాత, లలిత, విజయలక్ష్మి, సరిత, నందిని, లక్ష్మీలతోపాటు సుమారు 50 మంది విద్యార్థినిలు ఉన్నారు.



పిల్లలూ..
కళ్లు జాగ్రత్త!



- సెల్‌ఫోన్లు, టీవీలతో ముప్పు
- అవసరమైనంత వెలుగు లేక కంటిపై ఒత్తిడి
- దుమ్మూధూళితోనూ ప్రభావం
- పోషకాహార లోపంతోనూ సమస్యలు
- దృష్టిలోపంతోపాటు అలర్జీలు
- ఐదారేళ్ల వయసు నుంచే భూతద్దాలు
- జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్య నిపుణులు

'సర్వేంద్రియానాం.. నయనం ప్రధానం..' కానీ, నేడు ఆ నయనానికి ప్రమాదం పొంచి ఉన్నది. సెల్‌ఫోన్లు, టీవీలతో అందరిలోనూ దృష్టిలోపం తీవ్రమవుతున్నది. ముఖ్యంగా చిన్నారులపై తీవ్ర ప్రభావం కనిపిస్తున్నది. దీనికితోడు ఎలక్ట్రికల్ వెలుతురూ దెబ్బ తీస్తున్నది. ఒకనాడు తాతయ్య, అమ్మమ్మలకు కనిపించిన భూతద్దాలు ఇప్పుడు ఐదారేళ్ల వయస్సు పిల్లలు పెట్టుకోవడం మామూలే అయ్యింది.

– నీలగిరి



రాష్ట్రంలో సుమారు 48శాతం ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది. ఇందులో 30శాతం వరకు పదిహేనేళ్ల వయస్సు వారేనని వెలుగులోకి వచ్చింది. సమాజంలో పెరుగుతున్న చదువు ఒత్తిడి, వెలుతురుకు దూరమవడం, వాతవరణంలో పెరిగిపోతున్న కాలుష్యం కూడా కంటి చూపు దెబ్బతినేందుకు కారణమవుతున్నట్లు తెలుస్తున్నది. ఇటీవలి కాలంలో వీడియోగేమ్స్, రైమ్స్, కార్టూన్ చానెళ్లకు పిల్లలు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. స్మార్ట్‌ఫోన్లు, టీవీలతోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. దీంతో మానసిక రుగ్మతలతో పాటు కళ్లకు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటున్నారు. స్కూళ్లకు వెళ్లాల్సిన సమయంలో దవాఖానల చుట్టూ తిరిగేవారు ఎక్కువగానే కనిపిస్తున్నారు. తెలంగాణ పాఠశాలల్లో పిల్లలలో హ్రస్వదృష్టి, దీర్ఘదృష్టి క్రమేపీ పెరుగుతున్నట్లుగా సర్వేల్లో వెల్లడిస్తున్నారు. ఎక్కువగా చిన్నారుల్లో దూరపు చూపు సమస్య ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇంకా దుమ్మూధూళి వల్ల కళ్లల్లో అలర్జీ పెరిగిపోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సహజ వెలుతురు ముఖ్యం..

కళ్లకు అవసరమైనంత సహజ వెలుతురులో ఉండడం ఎంతో అవసరం. కానీ, ఇటీవలి కాలంలో పెరుగుతున్న సౌకర్యాలతో పొద్దంతా కూడా కరెంట్ వెలుగుల్లోనే గడపాల్సి వస్తున్నది. ఒక్కోసారి మసక వెలుతురులోనూ ఉండాల్సి వస్తున్నది. ఇలాంటి కారణాల వల్ల కళ్లపై భారం పడుతున్నది. ఎక్కువ శాతం కృత్రిమ వెలుతురులో ఉండి ఒక్కసారి సహజ వెలుగులోకి రావడం వల్ల కూడా కొంతవరకు ఒత్తిడి పెరుగుతుంది. దీని వల్ల కూడా చిన్నారులు కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా లైట్ల వెలుగుల్లో ఫోన్లు ఆడడం, టీవీలు చూడడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు.

ప్రభావం చూపుతున్న ఫోన్లు.. టీవీలు..

నిజానికి ట్రాయ్ నిబంధనల ప్రకారం 18 ఏళ్లలోపు పిల్లలు సెల్‌ఫోన్ వాడకూడదన్న నిబంధన ఉన్నది. వీటి వినియోగం వల్ల పిల్లల్లో ఆలోచనా శక్తి క్రమేపీ మొద్దుబారే ప్రమాదమున్నది. ముఖ్యంగా సెల్‌ఫోన్ల నుంచి వచ్చే రేడియోధార్మిక కిరణాలు సున్నితమైన మెదుడు కణజాలాన్ని నాశనం చేస్తాయి. ఇది చిన్నపిల్లలో మరీ ఎక్కువగా ఉంటుంది. నిమిషానికి 12 నుంచి 14సార్లు కనురెప్పలు మూయాలి. కానీ, అలా చేయకుండా అదే పనిగా సెల్‌ఫోన్ చూస్తే కార్నియా దెబ్బతింటుంది. కళ్లలో డ్రైనెస్(పొడిబారి) ఏర్పడి తీవ్ర ఒత్తిడి పడుతుంది. దీంతో చూపు తగ్గే ముప్పు ఉంటుంది. అయితే చాలామంది తల్లిదండ్రులు పిల్లలు మారాం చేస్తున్నారనో.. లేదా గొప్పలు చెప్పుకోవడానికో సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు ఇస్తున్నారు. లేదంటే టీవీల ముందు గంటలకొద్దీ అతుక్కుపోతున్నారు. దీని వల్ల చిన్నవయసులోనే కళ్లతో పాటు మానసిక ఎదుగుదల సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఐదారేళ్ల వయసు నుంచే భూతద్దాలు పెట్టుకుని తిరుగుతున్నారు.



పెరుగుతున్న అలర్జీ సమస్యలు..

ప్రస్తుతం రోజురోజుకూ కాలుష్యం పెరుగుతున్నది. పిల్లలు బయటి వాతావరణంలో ఆడడం కూడా ప్రమాదకరంగా మారుతున్నది. దుమ్మూధూళిలో ఆడడం, కళ్లను సక్రమంగా శుభ్రం చేసుకోకపోవడం వల్ల అలర్జీ సమస్యలు వస్తున్నవి. పిల్లలను బైక్‌పై బయటకు తీసుకెళ్లినప్పుడు ముందు కూర్చోబెట్టుకోవడం వల్ల కూడా చల్లని, కలుషిత గాలి తాకి కళ్లపై ప్రభావం పడుతున్నది.

పోషకాహార లోపం..

ఇటీవలి కాలంలో పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఇదే విషయాన్నే అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. పోషకాహారం సరిగ్గా అందకపోవడం వల్ల కూడా కంటి వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. చిన్నప్పటి నుంచే పోషకాహారం విషయంలో తల్లిదండ్రులు దృష్టిపెట్టాలనీ, ముఖ్యంగా కళ్లకు అవసరమైన 'ఏ' విటమిన్ దొరికే ఆకు కూరలు, ఇతర పండ్లను ఎక్కువగా అందించాలని సూచిస్తున్నారు.

ఆదిలోనే గుర్తిస్తే మేలు..

పిల్లలను ఎప్పుడూ ఓ కంట కనిపెడుతూ ఉండాలి. ఎక్కువ సమయం టీవీలకు అతుక్కుపోకుండా చూడాలి. టీవీలకు దగ్గరగా కాకుండా దూరంలో కూర్చొమని చెప్పాలి. పాఠశాలల్లో



బోర్డుపై రాసే అక్షరాలు సరిగ్గా కనిపిస్తున్నాయో? లేదో? అడిగి తెలుసుకోవాలి. సెల్‌ఫోన్లతో ఆడనీయద్దు. ముఖ్య ంగా రాత్రి వేళ ఫోన్ అసలే ముట్టనీయద్దు. తదేకంగా టీవీ, ఫోన్లు చూడడటం వల్ల కళ్లలో ఉండే నీటిపొరపై ఒత్తిడి పెరిగి కంటి వ్యాధులు వచ్చే ప్రమాదముంటుంది. వీలైనంత వరకు చిన్నారుల్లో దృష్టి లోపాలను ఆదిలోనే గుర్తించాలి. ఇలా చేయని పక్షంలోనే సమస్య ముదిరి ఆపరేషన్‌కు దారితీస్తుంది. ఒక్కోసారి చూపు కోల్పోయే ప్రమాదముంటుంది. ఇదే విషయాన్ని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. టీవీలకు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలని చిన్నారుల తల్లిదండ్రులను హెచ్చరిస్తున్నారు.

పోషకాహారం ఎంతో ముఖ్యం



పిల్లలకు చిన్నప్పటి నుంచే పోషకాహారాన్ని అందించడం ఎంతో ముఖ్యం. పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల్లో కంటి సంబంధిత వ్యాధులు ఎక్కువగా వచ్చే ప్రమాదముంది. పిల్లలు టీవీలు, సెల్‌ఫోన్లకు అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పుస్తకాలను 40 సెం.మీ. దూరంలో ఉంచుకుని చదవడం మంచిది. ఏకదాటిగా చూడకుండా కంటి రెప్పలను ఆడించాలి. పిల్లలను ఎక్కువగా ఆరు బయట వాతావరణంలో ఆడుకోనివ్వాలి. ప్రాథమిక దశలో కంటి సమస్య గుర్తించాలి. ఏ మాత్రం అనుమానం వచ్చినా వైద్యుడిని సంప్రదించాలి.

–డా. ఏసీహెచ్ పుల్లారావు. ప్రముఖ కంటి వైద్యులు. నల్లగొండ

సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలి



బరువు తక్కువ ఉన్న పిల్లల్లో, ఎదుగుదల సరిగ్గా లేని పిల్లల్లో కంటి సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. దుమ్ము ధూళిలో తిరగడం వల్ల కళ్లపై భారం పడుతుంది. ఎక్కువగా ఏ విటమిన్ అందే ఆహారాన్ని అందించాలి. చదివేటప్పుడు మసక వెలుతురు గాకుండా మంచి వెలుతురులో చదువుకునేలా ఏర్పాటు చేయాలి.

–డా. హిందు, ప్రముఖ కంటి వైద్యులు



సమాజ నిర్మాణంలో మహిళలదే ప్రముఖపాత్ర

- విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖల మంత్రి జగదీశ్‌రెడ్డి



అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్ : సమాజ నిర్మాణంలో పురుషుల కంటే మహిళల పాత్రే అధికమని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెమ్మికల్ జీపీఎఫ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సానుభూతి దినోత్సవంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి 34మంది అనాథ పిల్లల పుట్టిన రోజు వేడుక సందర్భంగా కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కుటుంబమైన ఆర్థికంగా అభివృద్ధి చెందిందంటే అది కేవలం మహిళ వల్ల మాత్రమే అవుతుందన్నారు. భవిష్యత్ గురించి ఆలోచించేది మహిళలే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలకు మహిళల పేర్లను పెడుతుందన్నారు. సమాజ నిర్మాణంలో ఎక్కువగా భాగస్వాములై మహిళలకు చైతన్యం కల్పించడం, మహిళలు పొదుపు చేసుకోవడం, మహిళా నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్న వర్ధ్ సంస్థను ఆయన అభినందించారు. అనాథ పిల్లలు సమాజానికి భారం కావొద్దని, వారికి చేయూతనిచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపిన వర్ధ్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమన్నారు. అనంతరం పిల్లలు ఆట పాటలతో అందరిని అలరించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, సర్పంచ్ సత్యం, మార్కెట్ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ కృపాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు అండగా ప్రభుత్వం : మంత్రి



గీత కార్మికులతో కలిసి ర్యాలీగా వస్తున్న మంత్రి

ఆత్మకూర్.ఎస్ : గీత కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెమ్మికల్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన గీత కార్మికుల ఆత్మీయసభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని దశల వారీగా అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో రూ.10లక్షల పింఛన్లు ఇస్తున్నామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలే కాకుండా ఎన్నికల్లో లేని కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళలకు పింఛన్లు ఇస్తున్నామన్నారు. ప్రైవేట్ దవాఖానల్లో ప్రసవం చేయించుకోవాలంటే రూ.లక్షలు ఖర్చుపెడుతున్నారని, సీఎం కేసీఆర్ ప్రభుత్వ దవాఖానలను కార్పొరేట్ దవాఖానలుగా తీర్చిదిద్ది ప్రసవం అనంతరం రూ.12వేలు, కేసీఆర్ కిట్‌ను అందిస్తున్నామన్నారు. గ్రామీణులను అభివృద్ధి చేయడానికి చేపల పెంపకం, కోళ్ల పెంపకం తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ముఖ్యమంత్రి తాటి, ఈత చెట్ల పన్ను రద్దు చేసి గీత కార్మికులకు ఊరట కల్పించామన్నారు. గీత కార్మికుల కోసం కల్లు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. గీత కార్మికుల కోసం తాటిచెట్లు ఎక్కేందుకు త్వరలోనే మిషన్లు అందిస్తామన్నారు. అనంతరం నెమ్మికల్‌లో ఇటీవల మృతి చెందిన తండు లింగయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, దండు మైసమ్మ చైర్మన్ బెల్లంకొండ యాదగిరి, సర్పంచ్‌లు సత్యం, పూలమ్మ, జానకమ్మ, వెంకన్న, బ్రహ్మంతోపాటు ఆయా గ్రామాల గీత కార్మికులు ఉన్నారు.

మెరుగైన ర్యాంకు కోసం ప్రజలు సహకరించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రవళికాప్రకాష్



అవగాహన ర్యాలీలో పాల్గొన్న చైర్‌పర్సన్ ప్రవళికాప్రకాష్

సూర్యాపేట అర్బన్ : స్వచ్ఛ సర్వేక్షణ్-2018కి సూర్యాపేట మున్సిపాలిటీని దేశ స్థాయిలో గతంలో కంటే మెరుగైన ర్యాంకు వచ్చే విధంగా ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికాప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక 31వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్త బుట్టలను పంపిణీ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా స్వచ్ఛతా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సమస్యల ఫొటోలను అప్‌లోడ్ చేయాలని కోరారు. తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చల్లమల్ల నర్సింహ, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధే ధ్యేయం : చైర్‌పర్సన్

పట్టణంలో అన్ని వార్డుల అభివృద్ధే ప్రధాన ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికాప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక 9వ వార్డులో రూ.6.20 లక్షల వ్యయంతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ఆమె మాట్లాడారు. ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రంగినేని ఉమామల్లికార్జున్‌రావు, ఏతు రాజారెడ్డి వార్డు ప్రజలు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే మహిళలందరికీ ఆదర్శనీయం

- మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రవళికాప్రకాష్
- జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలేకు ప్రముఖుల నివాళి



సూర్యాపేటటౌన్ : సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్, తదితరులు

సూర్యాపేటటౌన్ : మహాత్మాజ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయి పూలే నేటి మహిళలందరికీ ఆదర్శనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికాప్రకాష్ అన్నారు. బుధవారం స్థానిక కొత్తబస్టాండ్ రోడ్డులోని పూలే విగ్రహం వద్ద తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయిపూలే 187వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. జ్యోతిరావుపూలేను ప్రతి పురుషుడు ఆదర్శంగా తీసుకొని మహిళలను గౌరవించాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ నేరెళ్ల లక్ష్మి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ లవకుశ, కౌన్సిలర్లు రమేష్, వనజ, భారతమ్మ, తాహేర్‌పాషా, మల్లీశ్వరి, జ్యోతి, కల్లెపల్లి మహేశ్వరి, రాధిక, కోఆప్షన్ సభ్యులు ఆనంద్, సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు, నాయకులు భాస్కర్, పూర్ణశశికాంత్, హసేన్, శేఖర్‌రెడ్డి, రంగారెడ్డి, మధు, నారాయణ, శ్రీను పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో... : సావిత్రిబాయిపూలే చిత్రపటానికి బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొల్క వెంకట్ నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఏరియా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జానయ్య, విలియ్, అంజి, శ్రీకాంత్, రవి పాల్గొన్నారు.

నలంద కళాశాలలో...: సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను నలంద కళాశాలలో నిర్వహించుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వెంకట్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



సూర్యాపేటటౌన్ : ఏరియా దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఎస్పీ నాయకులు

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..: సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు బైరు వెంకన్నగౌడ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, వై.సాయినేత, మాణిక్యం, సంపత్, రవి, రాజు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో...: సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఆ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పుట్ట కిషోర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రావణ్, అశోక్, జనార్ధన్, రవికుమార్, అంజి, వీరయ్య, రాంబాబు, రాములు పాల్గొన్నారు.



ఆత్మకూర్.ఎస్ : సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మనం ఫౌండేషన్ సభ్యులు

ఆత్మకూర్.ఎస్ : మండల పరిధిలోని నెమ్మికల్‌లో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భగా మనం వ్యవస్థాపకుడు కరుణాకర్ ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నారాయణ, జాన్, అనంత్, దయాకర్, ప్రశాంత్, ప్రవీణ్, సునీల్, సురేందర్, నరేందర్ ఉన్నారు.

బొడ్రాయిబజార్ : పట్టణంలోని ప్రతిభ డిగ్రీ కళాశాలలో టీమాస్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్య వేదిక(టీమాస్) జిల్లా చైర్మన్ వసంత సత్యనారాయణపిళ్లే, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు తలమల్ల హసేన్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మట్టిపల్లి సైదులు, ఎం.డి.ఖాలేద్ అహ్మద్, గోపి, నాగార్జున్‌రెడ్డి, పూలన్, వెంకటేశ్వర్లు, నాగయ్య, గోవింద్, శ్రీకాంత్, శ్రీనివాస్, జె.నర్సింహారావు, గోపాల్ పాల్గొన్నారు.



సూర్యాపేటటౌన్ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...



సూర్యాపేటటౌన్ : మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో...



సూర్యాపేటటౌన్ : నలంద కళాశాలలో...

శిథిలావస్థలో 'నాగుల పహాడ్' ఆలయం

కాకతీయ సామంతులైన రేచర్ల వంశీయుల చరిత్రకు సాక్షంగా ఉన్న నాగులపహాడ్ ఆలయాలు శిథిలావస్థకు చేరాయి. గత పాలకులు వీటి గురించి పట్టించుకోక పోవడంతో దీని అద్భు త శిల్పసంపద ఆనవాళ్లు కోల్పోయింది. మూసీ నది ఒడ్డున నిర్మించిన త్రికుటేశ్వర, వీరభద్ర స్వామి ఆలయాలు. పూర్తిగా దెబ్బ తిన్నగా గ్రామస్తులు, పురావస్తు శాఖలు సంయుక్తంగా ఇటీవల ఇటీవల తిరిగి నిర్మించగా.. మరో ఆలయం మాత్రం పునరుద్ధరణకు నోచుకోలేదు.

– పెన్‌పహాడ్



పూర్తిగా శిథిలావస్థకు చేరిన వీరభద్ర స్వామి ఆలయం (నల్లగుడి)

రేచర్ల' వంశీయుల చరిత్రకు సాక్షం ఈ ఆలయం

గుప్తనిధుల కోసం గర్భ గుడిలో తవ్వకాలు

ఆక్రమణలో ఆలయ భూములు

పర్యాటక కేంద్రముగా తీర్చిదిద్దాలని భక్తులు వేడుకోలు

మూసీ నది ఒడ్డున, అమనగల్ కేంద్రంగా పరిపాలన సాగించిన కాకతీయ సామంతరాజు కాటిరెడ్డి నామిరెడ్డి క్రీ.శ 1256లో పెన్‌పహాడ్ మండల పరిధిలోని నారాయణగూడెం శివారులో నాగులపహాడ్ దేవాలయాన్ని నిర్మించాడు. అద్భుత శిల్పకళా నైపుణ్యంతో ఈ ప్రాంతంలో రెండు దేవాలయాలు నిర్మించారు. కాటిరెడ్డి నామిరెడ్డి, ఐతిరెడ్డిల తల్లి ఐతాంబికకు పుణ్యం చేకూర్చుకోవడానికి ఈ ఆలయాలు నిర్మించినట్లు త్రికుటేశ్వర ఆలయంలోని శాసనంలో లిఖించబడింది. ఐతేశ్వర, కాటేశ్వర, నామేశ్వర, పేర త్రిలింగాలను త్రికుటములతో ప్రతిష్టించబడి ఉన్నాయి. అందుకే ఈ ఆలయాన్ని త్రికుటేశ్వరాలయంగా పిలుస్తారు. ఆలయంలో గంగా, యమున , సరస్వతి, నంది విగ్రహాలతో పాటు మూడు వైపులా శివలింగాలు ప్రతిష్టించారు. ఆగ్నేయంగా గొర్రెపై అగ్నిదేవుడు, దక్షిణాన దున్నపోతుపై యముడు, నైరుతిన నిరుత్తి రాక్షసుడు, పడమరన మొసలిపై వర్ధుడు. వాయువ్యమున జింకపై వాయుదేవుడు, ఉత్తారాన మనిషిపై కుబేరుడు, ఈశాన్యానాన నందిపై ఈశాన్యుడు కొలువుతీరిన తీరు ఆకట్టుకుంటుంది. త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరులు శంబులు, త్రిశులాల చేతపట్టి నంది, హంస, గరుత్మంతులపై ఆశీనులై ఆశీస్సులు అందిస్తున్నట్లుగా విగ్రహాలు ఇక్కడి ప్రత్యేకత. ఆలయ స్తంభాలపై రామాయణం, మహాభారతం తెలిపే కథలకు సంబంధించిన చిత్రాల శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. ఈ ఆలయాల్లో ఎక్కడ చూసినా కాకతీయల శిల్పకళ ఉట్టిపడుతుంది. ఈ రెండు ఆలయాల మధ్య కొంత ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలంలో నిజాం నవాబులు చిన్న మసీదు నిర్మించినట్లు ఆనవాళ్లు కన్పిస్తున్నాయి.

శిథిలావస్థకు చేరిన ఆలయాలు

ఈ ప్రాంతంలో కాకతీయులైన రేచర్ల రెడ్డి రాజులు త్రికుటేశ్వర(తెల్లగుడి), వీరభద్రస్వామి(నల్లగుడి)లను తన తల్లిదండ్రుల పేర నిర్మించారు. గత పాలకులు ఈ ఆలయాలను పట్టించుకోక పోవడంతో శిథిలావస్థకు చేరాయి. వీరభద్రస్వామి (నల్లగుడి) గర్భగుడితో పాటు మిగతా ప్రాంతాల్లో కూడా గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం పెద్ద ఎత్తున తవ్వకాలు జరిపారు. పెద్దపెద్ద రాతి బండలు తొలగించడంతో శిలలు, కళాఖండాలు ధ్వంసమయ్యాయి.

ఆక్రమణలో ఆలయ భూములు.. గర్భ గుడి

నాగులపహాడ్ దేవాలయం పోషనార్థం కాకతీయ గణపతిమహారాజు పెద్ద ఎత్తున భూమిని కేటాయించారు. నాగులపాటి మూసీ నది ప్రక్కన 20 ఎకరాలు, తూర్పున చెరువు దగ్గర 8 ఎకరాలు, విశ్వనాథ సముద్రం వద్ద 16 ఎకరాలను, మరి కొన్ని ప్రాంతాల్లో 50 ఎకరాల భూమి ఆలయానికి కేటాయించినట్లు ఆలయ శాసనాల్లో ఉంది. కానీ సదరు భూములు అన్యాక్రాంతమయ్యాయి. గర్భగుడి పక్కన ఉన్న భూములతో పాటు, గర్భగుడి సైతం ఓ రైతు తన పేరున పట్టా చేయించుకున్నాడు. దీంతో ఆలయ దేవతామూర్తులకు దూప దీప నైవేద్యాలు కరువయ్యాయి.



గర్భగుడిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు (ఫైల్)



పూడిపోయిన అత్యద్భుత శిల్పసంపద



వీరభద్రస్వామీ ఆలయం వెనుక భాగంలో భారీ శిలలపై చెక్కిన నిర్మాణం

త్రికుటేశ్వరాలయ నిర్మాణం

త్రికుటేశ్వర ఆలయం(తెల్లగుడి) పునరుద్ధరణకు పురావస్తు శాఖ రూ. 9.5 లక్షలు విడుదల చేయగా.. గ్రామస్తులు కూడా వితరణ చేయడం ద్వారా మొత్తం రూ. 10 లక్షలతో తిరిగి నిర్మించారు. త్రికుటేశ్వరాలయంలోని ఐతేశ్వర, కాటేశ్వర, నామేశ్వర, పేర త్రిలింగములతో ఉన్న గర్భగుడి పైభాగాన గోపురాలను, గర్భగుడికి ఎదురుగా భారీ రాతి ధ్వజస్తంభం, పక్కనే నవవిగ్రహాలను, ఆలయం చుట్టు ప్రహరీ నిర్మించారు. పక్కనే ఉన్న మరో ఆలయం వీరభద్రస్వామి(నల్లగుడి) పూర్తిగా శిథిలావస్థలో ఉండి జీవం కోల్పోయింది. ఆలయ గర్భగుడిలో ఉన్న వీరభద్రస్వామి, నటరాజ్, శివలింగాన్ని తొలగించి గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారు.

పర్యాటక ప్రాంతంగా గుర్తింపు

సమైక్య పాలకులు పట్టించుకోని ఈ ఆయాలు తెలంగాణ ఏర్పాటయ్యాక పునరుద్ధరణకు నోచుకుంటున్నాయి. రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నాగులపహాడ్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నారు. ఆలయాభివృద్ధికి సుమారు రూ.10కోట్లు ప్రకటించినట్లు తెలిసింది.

ఆలయాలకు పూర్వవైభవం తేవాలి




పురాతనమైన నాగుపహాడ్ దేవాలయాలకు ప్రభుత్వం పూర్వ వైభవం తేవాలి. ఈదేవాలయ ఆవరణలో ఉన్న శ్రీఆంజనేయ స్వామీకి నేను రోజు దూప దీప నైవేద్యాలు సమర్పిస్తాను. దేవాదాయ శాఖ జాబితాలో నాగులపహాడ్ దేవాలయం లేకున్నా నా సొంతంగానే శివపార్వతులకు దూప దీప నైవేద్యాలు అందిస్తా. కానీ పూర్తిగా శిథిలావస్థలో ఉన్న వీరభద్రునికి మాత్రం సాధ్యం కావడం లేదు. దీనిని కూడా పునరుద్ధరించాలి.

–ఇరువంటి యాదగిరి లక్ష్మీనరసింహ శాస్త్రి

చుక్కల రాతతో.. ఎందరికో జీవితం

- **అంధులకు అక్షర వెలుగుల ప్రదాత లూయి బ్రెయిల్**
- **రహస్య సైనిక భాషనే బ్రెయిలీ లిపిగా మార్చిన మహనీయుడు**
- **ఎందరికో విద్యనందిస్తున్న నల్లగొండలోని సూరదాస్ భవన్**



భానుపురి : తమకు కంటి చూపు లేక పోవడంతో చదువుకు దూరమవుతున్న ఎందరికో బ్రెయిలీ లిపి ద్వారా విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు లూయిస్ బ్రెయిల్. ఈయన కూడా అంధుడే అయినా విద్య నేర్చుకోవాలనే పట్టుదలతో రహస్య సైనిక భాషను లిపిగా మార్చి తన లాంటి వారికి విద్యాదానం చేశాడు. ఆయన కృషి ఫలితంగానే నేడు అంధులు కూడా విద్యలో రాణిస్తూ ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. నేడు ఆయన జన్మదినం సందర్భంగా ఈ కథనం.

కేరాఫ్ ప్యారీస్

లూయిస్ బ్రెయిల్ 1809 జనవరి 4న ప్యారిస్ దేశంలోని కొపవ్రే లో జన్మించాడు. తన తండ్రి నడుపుతున్న గుర్రపు స్వారీకి అవసరమయ్యే పనిముట్ల తయారీ దుకాణంలో ఓ పరికరానికి రంధ్రాలు చేస్తుండగా చిన్న ఇనుప మేకు ఆయన కంటికి తగలడంతో చిన్న తనంలోనే కంటి చూపు కోల్పోయాడు. తాను చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగా లన్న ఆశ నెరవేరకుండా పోయింది. కానీ తాను ఎలాగైనా చదువుకొని ఉన్నత స్థానానికి చేరాలన్న పట్టుదలతో లిపిని తయారు చేయాలని సంకల్పించాడు.

రాసే స్క్రిప్ట్ కనిపెట్టాలనే ఆలోచనలో ఉన్న లూయిస్ తండ్రి పోత్సాహంతో రాయల్ ఇనిస్టి టూట్ ఆఫ్ బ్లైండ్ పాఠశాలలో చేరాడు.1821వ సంవత్సరంలో చార్లెస్ బార్బియర్ అనే సైనిక అధికారి లూయిస్ చదువుకుంటున్న పాఠశాలకొచ్చి సైనికులు వాడే రహస్య భాష(12 అక్షరాల బుడిపెలతో ఉన్నది.)అంధులు నేర్చుకుంటే బాగా ఉపయోగపడుతుందని అభిప్రాయ పడ్డాడు. కానీ ఆ భాష నచ్చని బ్రెయిలీ కొంతకాలం దానిపై అధ్యాయనం చేసి 12 చుక్కలను 6కు తగ్గించి కొన్ని అక్షరాలను తానే స్వయంగా కనిపెట్టాడు. 1838లో ఫ్రాన్స్ ప్రభుత్వం ఆ లిపిని అధికారికంగా గుర్తించి బ్రెయిలీ లిపిగా ప్రకటించింది.

సూరదాస్ ఎవరు...

నల్లగొండ జిల్లా కేంద్రంలోని గొల్ల గూడలో నెలకొల్పిన అంధుల పాఠశాలకు సూరదాస్ భవన్‌గా పేరు పెట్టారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సూరదాస్ ఓ అంధ ఆధ్యాత్మిక కవిగా, రచయితగా పేరుగాంచాడు. సూరదాస్ కృష్ణుడి జీవితంపై రచించిన పద్యాలు, భక్తిగీతాలు ఎంతో నేటికి కూడ ప్రాచుర్యం పొందాయి.

డ్వాబ్ గురించి..

జిల్లా కేంద్రంలో అంధుల ఆశాజ్యోతి పొనుగంటి చొక్కరావు అధ్వర్యంలో డెవలప్‌మెంట్ వెల్‌ఫేర్ అసోషియన్ ఆఫ్ బ్లైండ్ (డ్వాబ్) సంస్థను ఏర్పాటు చేసి దాని ఆధ్వర్యంలో అంధుల పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఇది తెలంగాణ ప్రాంతంలో అంధుల కోసం అంధులు నిర్వహిస్తున్న ఏకైక పాఠశాల. దీంతో పాటు తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల ఇదొక్కటే. ఇందులో 1996లో విద్యార్థులకు వసతి గృహం ఏర్పాటు చేశారు. సుమారు 400 మంది కూర్చోగలిగే ఆడిటోరియం అందుబాటులో ఉంది. పాఠశాలలో బ్రెయిల్ సాఫ్ట్‌వేర్, టైప్‌రైటర్, ప్రింటర్, గ్రంథాలయం కూడా అందు బాటులో ఉంది. ఈ పాఠశాల విద్యార్థులు ప్రేమించు, రెబల్ సినిమాల్లో కూడా నటించి తమ ప్రతిభను కనబర్చారు. ఈ సంస్థకు ఆర్థిక సాయం చేయాలనుకున్న వారికి ఆదాయపన్ను మినహాయింపు.



గానుగుబండ గ్రామంలో ఇటీవల జరిగిన కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడ్డ టీఆర్ఎస్ నాయకులు గుండగాని శ్రీనివాస్‌గౌడ్, వెంకన్నలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

– తుంగతుర్తి

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

• పీఏసీఎస్ చైర్మన్ అశోక్‌రెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఉప్పలయ్య



విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ అశోక్‌రెడ్డి, ఉప్పలయ్య

నాగారం : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని పీఏసీఎస్ చైర్మన్ గుంటకండ్ల అశోక్‌రెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. పదోతరగతి చదివే విద్యార్థులకు దాతల సాయంతో అల్పాహారం అందజేయడం అభినందనీయమన్నారు. బుధవారం మండల పరిధిలోని ఫణిగిరి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అందించే అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తిరుమలగిరిలోని తిరుమల సహకార జూనియర్ కళాశాల వారి సహకారంతో 53మంది పదో తరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అల్పాహారానికి సహకరించిన దాతలు విశాఖ వేణుధర్‌రెడ్డి, జంగలి శ్రీనివాస్‌లను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య, ఎస్ఎంసీ చైర్మన్ జాన్‌పాష, పూర్వ విద్యార్థులు మేకల సుజాత, గట్టు వెంకటనారాయణ, రామ్మూర్తి, ఉపాధ్యాయులు నారాయణ, సైదులు, ఆంజనేయులు, విద్యాసాగర్‌రెడ్డి, ఆసీఫ్ అలి తదితరులు పాల్గొన్నారు.

క్రషర్ మిల్లును నిలిపివేయాలని తండావాసుల ధర్నా



క్రషర్ మిల్లు వద్ద ధర్నా చేస్తున్న మాణిక్యతండా వాసులు

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామ ఆవాసం మాణిక్యతండా సమీపంలోని క్రషర్ మిల్లును నిలిపివేయాలని కోరుతూ తండావాసులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్టలో బ్లాస్టింగ్‌తో బండరాళ్లు ఎగిసి పడి తమ పొలాల్లో పడుతున్నాయని ఆరోపించారు. బండరాళ్ళు ఎగిసి పడుతుండడంతో రోజు భయాందోళనతో గురికావాల్సి పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అధికారులు స్పందించి క్రషర్ మిల్లు అనుమతి రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో భూక్యా మల్లేష్, ధరావత్ దస్రు, ధరావత్ భీముడు, దరావత్ సైదులు, కృష్ణ, నిమ్మ, లింగస్వామి, భిక్షం, ఈశ్వర్, హరిలాల్, లచ్చిరాం, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి : సర్పంచ్



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ నాగేశ్వర్‌రావు

నూతనకల్ : ప్రతి ఇంట్లో మరుగుద్దొ నిర్మించుకోవాలని సర్పంచ్ కొమ్ము నాగేశ్వర్‌రావు అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని బిక్కుమళ్ల గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బుధవారం ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చిన్న రాజేష్, హరికృష్ణ, భద్రాచలం లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

పాడిరైతులకు అండగా మదర్‌డెయిరీ : నాగానంద్



మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న మదర్ డెయిరీ మేనేజర్ నాగానంద్

నాగారం : పాడి రైతులకు అండగా మదర్ డెయిరీ ఉంటుందని తుంగతుర్తి పాల శీతలీకరణ మేనేజర్ నాగానంద్ అన్నారు. బుధవారం నాగారం గ్రామానికి చెందిన పులుగూరు మోహన్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతనికి డైరీ నుంచి మంజూరైన రూ.5వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పాల సూపర్‌వైజర్‌లు వెంకటేశ్వర్లు, చైర్మన్ పులిగిళ్ల వెంకట్‌రెడ్డి, అనంతుల సత్తయ్య, వెంకన్న, సోమయ్య, సాయిలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

• **అర్వపల్లి :** గిరిజన ప్రజా సమాఖ్య తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలపరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన రమావత్ గౌతమ్‌నాయక్‌ను నియమిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్‌నాయక్ బుధవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌతమ్‌నాయక్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన ప్రజా సమాఖ్య బలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

• **మద్దిరాల :** మండల పరిధిలోని గోరెంట్ల గ్రామానికి చెం దిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు పేరబోయిన వెంకటయ్య(76) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. వెంకటయ్య మృతి పట్ల సీపీఎం నాయకులు తొొట్ల ప్రభాకర్, బద్దం సోమిరెడ్డి, పో లోజు సైదులు, కన్న వీరయ్య సంతాపం తెలిపి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

• **నూతనకల్ :** చెప్పుకుట్టే, డప్పు కొట్టే వృత్తిదారులకు నెలకు రూ.2వేల ఫించన్ ఇవ్వాలని కోరుతూ టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు ఆసంఘం నాయకులు భారీగా తరలివేళ్లారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దంతాల వెంకటయ్యమాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో అమోదించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేచ్చేందుకు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకేళ్లాలని ఆయన కోరారు. తరలివెళ్లిన వారిలో ఆ సంఘం మండలాధ్యక్షుడు కొమ్ము శ్రీనువాస్, పాల్వాయి సుజాత, ఇమ్మడి మల్సురు, చంద్రయ్య, ముత్తయ్య, వీరన్న, లింగయ్య, రాములు, జనార్దన్ తదితరులు ఉన్నారు.

• **తిరుమలగిరి నమస్తేతెలంగాణ :** అయ్యప్ప భక్తు లు బధవారం మండల కేంద్రం నుంచి శబరిమలై తరలి వెళ్లారు. స్థానిక గణేష్ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం పడిపూజలతో శబరిమలై తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ జనార్దన్ మాట్లాడుతూ మనిషి మంచి మార్గంలో జీవించే విధంగా దైవ చింతన ఎంతో దోహదం చేస్తుందన్నారు. శబరిమలై తరలిన వారిలో ఎడ్లరాజు, రవీందర్, యాదగిరి, మహేష్, కార్యక్రమంలో వైదీనదయాళ్, రాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.



నూతనకల్ : టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ అరుణజ్యోతి, ఆ సంఘం నాయకులు



అర్వపల్లి : టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న ఆ సంఘం నాయకులు

Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

Bank Specialist Officers Exam Special

Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.

Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:

4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:

Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order. A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.

As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:

Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191 (c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by (e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:

Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:

P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:

Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.

You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:

In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

• నియోజకవర్గంలో నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు


తుంగతుర్తి : నివాళులర్పిస్తున్న జాగృతి నాయకులు


తిరుమలగిరి : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి, నమస్తేతెలంగాణ : సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలో బుధవారం బీసీ సంక్షేమ సంఘం, పూలే అధ్యాన వేధిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పూలే అధ్యాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే గొప్ప సామాజిక వేత్త, భారత దేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలని అన్నారు. ఆమె ఆశయ సాధనకు అందరూ కృషిచేయాని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లా చక్రపాణి, పోరెల్ల లక్ష్మయ్య, శ్రీను, యాద గిరి, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తిలో..

తుంగతుర్తి : సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో భాగంగా డీజీఆర్ఎం కళాశాలలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నియోజకవర్గ కన్వీనర్ యలగందుల మల్లేష్‌నేత, మండల కన్వీనర్ సన్నాయిల సంపత్, యూత్ కన్వీనర్ సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారంలో..

నాగారం : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన ఎంఈఓ బాలునాయక్ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాలలో 36మంది విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన దుప్పట్లు పంపిణీ చేశారు. మండల పరిధిలోని ఫణిగిరి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్ఓ శిరిన్, ప్రమీల, శ్రీలత, పుష్పలత, నారాయణ, సైదులు, మల్లయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో..

అర్వపల్లి : మండలకేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి జయంతి వేడుకల్లో ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళితులు, బలహీన వర్గాల ప్రజలు, మహిళల్లో విద్యాభివృద్ధి కృషి చేసిన మహాత్మ సావిత్రిబాయి సావిత్రిభాయిని ఆదర్శంగా తీసుకుని ఆడపిల్లలను చదివించాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు లింగంపల్లి జగన్నాధం, మామిడాల రాజలింగం, దావుల లింగయ్య, కడారి యాగానందం, నోముల పుల్లయ్య, తూటిపెల్లి మల్లేష్, కుంభం వెంకన్న, డి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


అర్వపల్లి : సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ మనీషావీరప్రసాద్

మద్దిరాలలో..

మద్దిరాల : మండల కేంద్రంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలో టీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు భూతం ప్రశాంత్‌యాదవ్ పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకున్న విజ్ఞానాన్ని ఆనాటి నుంచే నలుగురికీ పంచాలని చదువుకు దూరంగా ఉన్న మహిళలను చైతన్యపర్చి వారికి విద్య నేర్పిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో భూతం మధు, రాంపాక ఉమేష్, రాంపాక నాగరాజు, భవానందరాజు, పోతరాజు మహేష్ ఉన్నారు.

నూతనకల్‌లో..

నూతనకల్ : సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని ఎస్ఎంఎస్ కళాశాలలో, నూతనకల్ జడ్పీహెచ్ఎస్, మాచినపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్త్రీ జాతి అభ్యున్నతికి అహర్నిశలు పోరాడిన మహనీయురాలని కొనియాడారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కవిత, సుధీర్, నాగమణి, మహేష్, వెంకన్న, అజిత్‌పాష, వాసు, వెంకన్న తదితరులు ఉన్నారు.


నాగారం : కేజీబీవీలో నివాళులర్పిస్తున్న ఎంఈఓ బాలూనాయక్


మద్దిరాల : పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు ప్రశాంత్‌యాదవ్


నూతనక : ఎస్ఎంఎస్ కళాశాలలో

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'


చెత్తను రిక్షాలోకి ఎత్తిస్తున్న సర్పంచ్ కళావతిసంజీవరెడ్డి

నూతనకల్ : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ ఫసియొద్దీన్, సర్పంచ్ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న చెత్తను ఊడ్చి రిక్షాలోకి ఎత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రజలు తమ ఇంట్లో ఉన్న చెత్తను వీధుల్లో కుప్పలుగా పోయొద్దని గ్రామ పంచాయతీ వార్డుల్లో ఏర్పాటు చేసిన చెత్త కుండిల్లో కానీ చెత్త రిక్షాలో కానీ వేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బీసు రాజేష్, సీపీఎం మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్, కట్ల మల్లారెడ్డి, కారోబార్ శంభయ్య తదితరులు ఉన్నారు.

ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన ఉమేష్


ఉద్యోగ బాధ్యతలు స్వీకరిస్తున్న ఉమేష్

తిరుమలగిరి,నమస్తేతెలంగాణ : మండల నూతన ఎంపీడీఓగా కె.ఉమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గ్రూప్ వన్ నుంచి ఎంపీడీఓగా ఉద్యోగం పొందారు. ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేస్తానని అన్నారు. అధికారులు అందరూ బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు ఆయన వెంట సూపరెండెంట్ హరిసాద్ ఉన్నారు.

ఉపాధిహామీ పనుల సమీక్షా సమావేశం


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సతీష్‌కుమార్

తిరుమలగిరి, నమస్తేతెలంగాణ : ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో కంటే ఎక్కువగా అనేక పనులు చేపట్టిందని, పని రోజులు కూడ పెంచిందని, అధికారులు బాధ్యతా యుతంగా పనిచేసి ప్రజలకు మేలు జరిగే విధంగా కృషి చేయాలని ఎంపీపీ సతీష్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయంలో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పనుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలో ఉపాధిహామీ పథకం కింద జరుగుతున్న పనుల వివరాలు తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఉమేష్, ఏపీఓ రవీందర్, సూపరింటెండెంట్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మ మృతికి ఎమ్మెల్యే కిశోర్ నివాళి


సీతమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిశోర్

మద్దిరాల : మండల పరిధిలోని పోలుమళ్ల గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు పాతూరి లింగారెడ్డి తల్లి పాతూరి సీతమ్మ(80) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఆమె మృతదేహంపై ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయన వెంట టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్.ఎ.రజాక్, ఆకుల ఉప్పలయ్య, మారం హర్షవర్ధన్‌రెడ్డి, బెజ్జంకి శ్రీరాంరెడ్డి, గంట నాగార్జున, కొలగాని వెంకన్న, వడ్డాణం మధుసూదన్, తాళ్లపల్లి యాదగిరి, రేసు వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురం పాఠశాలలను పరిశీలించిన 3ఆర్ఎస్ పరిశీలన రాష్ట్ర బృందం సభ్యులు

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను 3ఆర్ఎస్, సీసీఈ పరిశీలన రాష్ట్ర బృందం సభ్యులు రాంబాబు, జిల్లా నోడల్ అధికారి వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. అనంతరం 3ఆర్ఎస్, సీసీఈ విధానం అమలును పరిశీలించారు. సీసీఈ విధానం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు డి.సైదులు, డి.మహేష్, అనురాధ, నాగరాజు, అనిత, అశోక్, వి.సైదులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న 3ఆర్ఎస్ పరిశీలన రాష్ట్ర బృందం సభ్యులు రాంబాబు, జిల్లా నోడల్ అధికారి వెంకటేశ్వర్లు